# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



పశువులకు శాశ్వతంగా గాలికుంట వ్యాధిని నివారిస్తాం..
పశుసం వర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి 16లో

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 29 అక్టోబర్ 2025 16 పేజీలు



# దండకారణ్యంలో అలజడి

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

ఎంకి పెళ్ళి.. సుబ్బి చావుకు వచ్చినట్లు ఆపరేషన్ కగార్ 2024 నుండి కేంద్ర భద్రత బలగాలు దండ కారణ్యాన్ని నలుదిక్కుల జల్లెడ పడుతుండడంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్న మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ నేతలతో పాటు సాదా రణ దళ సభ్యుల వరకు దండకారణ్యంలో ఊపిరి పీల్చుకోలేక పోతున్న పరిస్థి తులు దాపరించడంతో మావోయిస్టు పార్టీలో అంతర్గత చర్చల్లో ఏర్పడ్డ విబేదాలు రెండు వర్గాలుగా విడిపోవడంతో ఆరు మాసాల కాలంలో మావోయిస్టు పార్టీకి నష్టం ఇప్పటికే జరిగి పోయింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి అలియాస్ దేవోజిని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియామకం చేయడంతో అంతర్గ త విబేదాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయి. కొద్ది రోజుల క్రితం మల్లోజుల వేణుగోపాల్ రావు లియాస్ సోనుదాదా, తక్కల్లపల్లి వాసుదే వారావు అలియాస్ ఆశన్నలు పెద్ద సంఖ్యలో వారి అనుచర ఘనంతో అటు మహారాష్ట్ర, ఇటు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ప్రభుత్వాల ముందు లొంగిపోవడంతో ఒక్క సారిగా దండకారణ్యంలో అలజడి మొదలైంది.



మావోయిస్టు పార్టీ ఇద్దరు అగ్రనేతలు చంద్రన్న, ప్రకాష్‌లు డిజిపి సమక్షంలో లొంగుబాటు.. పార్టీలో ఏం జరుగుతుంది..? సర్వత్ర చర్చ..





2లో



2లో

## ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త.. వరి ధాన్యం కొనుగోల లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.



2లో

## రానున్న రెండు రోజులు మొంథా తుఫాన్ ప్రభావం

రాబోయే 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో అక్టోబర్ 28 ప్రభాతవార్త : జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి ప్రభుత్వ ఆదేశాల మేరకు వాతావరణ శాఖ హెచ్చరికల ననుసరిం చి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు జిల్లా ప్రత్యేక అధికా రులు ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారుల తో ముందస్తు జాగ్రత్త చర్యల పై సమీక్ష నిర్వహించారు.

## పెద్ద ఆసుపత్రి సూపరింటెండెంట్ తొలగింపు

ఎంజిఎంలో వరుస సంఘటనలపై స్పందించిన ప్రభుత్వం

నూతన సూపరింటెండెంట్‌గా హరీష్ చంద్రరెడ్డి

వరంగల్ సిటి అక్టోబర్28 ప్రభాతవార్త : ఉత్తర తెలంగాణ కు పెద్ద దిక్కుగా ఉన్న పెద్ద ఆసుపత్రి గా పేరు గాంచిన ఎంజిఎం ఆసుపత్రిలో జరుగుతున్న వరుస సంఘటనలపై ప్రభుత్వం స్పందించి సూపరింటెం డెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె కిషోర్ కుమార్ ను తొలగించి మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సూపరిం టెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి హరీష్ చంద్రరెడ్డిని వరంగల్ ఎంజిఎం సూపరిం టెండెంట్ ఇంచార్జీగా నియామిస్తూ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ ఎ.ఎస్. క్రిష్టినా చోంగ్తు ఉత్తర్వులు జారీ చేశారు.



పెద్ద ఆసుపత్రిలో శ్వాస కొరత

2లో

పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లు
ఇద్దరు పసిపిల్లలకు ఒకే ఆక్సిజన్ సిలిండర్
కేర్ టేకర్ లేకుండా బయటికి పంపిన వైనం
డాక్టర్ల తీరు పై మండిపడుతున్న ప్రజలు

వరంగల్ సిటీ ప్రభాతవార్త : వరంగల్ పెద్ద ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం మరో సారి బయట పడింది.ఇద్దరు పసిపిల్లల ప్రాణాలపై డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వరంగల్ ప్రజలు మండిపడుతున్నారు.

వార్త కథనానికి స్పందన

2లో

# దండకారణ్యంలో అలజడి

**మావోయిస్టు పార్టీ ఇద్దరు అగ్రనేతలు చంద్రన్న, ప్రకాష్‌లు డిజిపి సమక్షంలో లొంగుబాటు..**

**పార్టీలో ఏం జరుగుతుంది.. ? సర్వత్ర చర్చ..**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ఎంకి పెళ్ళి.. సుబ్బి చావుకు వచ్చినట్లు ఆపరేషన్ కగార్ 2024 నుండి కేంద్ర భద్రత బలగాలు దండ కారణ్యాన్ని నలుదిక్కుల జల్లెడ పడుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్న మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ నేతలతో పాటు సాధారణ దళ సభ్యుల వరకు దండకారణ్యంలో ఊపిరి పీల్చుకోలేకపోతున్న పరిస్థితులు దాపరిం చడంతో మావోయిస్టు పార్టీలో అంతర్గత చర్చల్లో ఏర్పడ్డ విబేధాలు రెండు వర్గాలుగా విడిపోవడంతో ఆరు మాసాల కాలంలో మావోయిస్టు పార్టీకి చేతికందనంత నష్టం ఇప్పటికే జరిగిపోయింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి అలియాస్ దేవోజిని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియామకం చేయడంతో అంతర్గత విబేదాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయి. కొద్ది రోజుల క్రితం మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనుదాదా, తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్నలు పెద్ద సంఖ్యలో వారి అనుచర ఘనంతో అటు మహారాష్ట్ర, ఇటు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ప్రభుత్వాల ముందు లొంగిపోవడంతో ఒక్కసారిగా దండకారణ్యంలో అలజడి మొదలైంది. ఇదే కోవలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆక్టోబర్ 21న మావోయిస్టు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, సికాస అగ్రనేత, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడైన బండి ప్రకాష్‌లు తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు.

చంద్రన్న కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని పెద్దపల్లి, జూల్లపల్లి మండలం వడకపూర్ గ్రామానికి చెందిన పుల్లూరి ప్రసాద్‌రావు, అలియాస్ చంద్రన్న గత 45 సంవత్సరాలుగా నాటి పీపుల్స్ వార్ పార్టీ నేటికి మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ అగ్రనేతగా కొనసాగుతున్నాడు. 1980 ప్రాంతంలో ఇంటర్మీడియట్ చదువుతుండగా రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో సభ్యునిగా కార్యకలాపాలు నిర్వహించి, పీపుల్స్ వార్‌లో అప్పటి ఆర్గనైజర్‌గా వ్యవహరించిన దగ్గు రాజలింగుతో చంద్రన్నకు పరిచయం ఏర్పడింది. అనంతరం మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జికి కొరియర్‌గా పనిచేస్తు, హైద్రాబాద్, కరీంనగర్ ప్రాంతాల్లో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు కొనసాగించాడు. 1980 ప్రాంతంలో జూలై మాసంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భూపాలపట్నంలో కిషన్‌జీని పోలీసులు అరెస్టు చేసి, జగ్దల్‌పూర్ జైలులో సంవత్సర కాలం శిక్ష అనుభవించాడు. సంవత్సరం తర్వాత 1981లో పీపుల్స్ వార్ ఆవిర్భావం తర్వాత సిర్పూర్ ఏరియా కమాండర్‌గా చంద్రన్న బాధ్యతలు చేపట్టినట్లు తెలుస్తుంది. అంచలంచెలుగా ఎదిగిన చంద్రన్న 2008లో పూర్తి స్థాయిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా చేరారు. 2021జూన్‌లో తెలంగాణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన యాప నారయణ అలియాస్ హరిభూషణ్ మృతి చెందడంతో ఆయన బాధ్యతలను చంద్రన్న చేపట్టాడు. 2024 డిసెంబర్‌లో తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీ బాధ్యతలు బదే



దామోదర్, అలియాస్ చొక్కారావుకు అప్పగించిన తర్వాత చంద్రన్న కేంద్ర కమిటీలో సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండి కొనసాగుతూ వస్తున్న చంద్రన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు జనజీవన స్రవంతిలో కలుస్తున్నట్లు ఆయన డిజిపి ముందు లొంగిపోయారు. ఆయన మీద ఉన్న రివార్డును ప్రభుత్వం ఆయనకు అందజేసారు.

బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి కార్మిక కుటుంబంలో పుట్టిన ప్రకాష్, సిపిఐ మావోయిస్టు పార్టీలో గత 42సంవత్సరాలుగా వివిధ స్థాయిల్లో అంచలంచెలుగా పార్టీలో ఎదిగిన ప్రకాష్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యునిగా కొనసాగు తున్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు సిపిఐ మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలస్తున్నట్లు డిజిపి శివదర్ సమక్షంలో ప్రకటించారు. 1982-84 మధ్య కాలంలో గోటు ద విలేజెస్ రాడికల్ యూనియన్ సభ్యునిగా ఆయన పొరాడి అనంతరం మావోయిస్టు పార్టీకి అనుబంధ సంస్థ అయిన సింగరేణి కార్మిక సంఘం సికాస నేతగా కోల్‌బెల్ట్ ఏరియాలో అనేక ఉద్యమాలు చేసారు. 1990లో మావోయిస్టు పార్టీలో అప్పటి పీపుల్స్ వార్‌లో పనిచేస్తున్న హేమదుర్గఅనే సహ కామ్రెడ్‌ను ఆయన వివాహం చేసుకున్నాడు. హేమదుర్గ ఆరుమాసాల క్రితం అజ్ఞాత జీవనం వీడి కరీంనగర్ పోలీసుల ముందు లొంగిపోయారు. ప్రకాష్‌పై పలు రాష్ట్రాలలో అనేక కేసులు ఉన్నాయి.

**మావోయిస్టు ఛీఫ్ అతడే.. తిప్పిరి తిరుపతి**

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి ఇంతకాలంగా ఎవరన్నది మంగళవారం తెలిపోయింది. తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ ముందు లొంగి పోయిన కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, రాష్ట్ర నాయకుడు బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్‌లు కేంద్ర కమిటీ మావో యిస్టు కార్యదర్శి తిప్పిరి తిరుపతి నియామకం అయినట్లు వారు వెల్లడిం చారు. మావోయిస్టు పార్టీలో అంతర్గత చీలికలు నిజమేనని, వారివురు స్పష్టం చేసారు. చీలిన వర్గాలది ఎవరి సిద్ధాంతం వారిదేనని వారు పేర్కొన్నారు. కానీ, మావోయిస్టు పార్టీ సిద్ధాంతం ఓడిపోలేదన్నారు. ప్రస్తుత పరిస్థితులు అనారోగ్య కారణాల వల్లనే తాము జనజీవన స్రవంతిలో కలుస్తున్నట్లు వారు వెల్లడించారు. తాము ఇప్పటికి కేంద్ర కమిటీ నాయకుడిగా నియామకమైన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీకే తమ మద్దతు ఇస్తామని లొంగిపోయిన ఇరువురు నేతలు వెల్లడించారు. మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోను, తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్నలను తాము విబేదిస్తున్నట్లు ప్రసాద్‌రావు, ప్రకాష్‌లు డిజిపి ముందు వెల్లడించారు. ఏదిఏమైనప్పటికి దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ వల్ల లంకను ఆంజనేయుడు తన తోక నిప్పటించినట్లు కగార్‌ను మొదలుపెట్టడంతో దండకారణ్యం నిప్పుల కుంపటిగా మారిపోయింది. ఇంక ఏం జరుగుతుందోనన్న ఆలోచనలతో ప్రజలు సర్వత్ర చర్చించుకుంటున్నారు.



# పెద్ద ఆసుపత్రి సూపరింటెండెంట్ తొలగింపు

**ఎంజిఎంలో వరుస సంఘటనలపై స్పదించిన ప్రభుత్వం**

**నూతన సూపరింటెండెంట్‌గా హరీష్ చంద్రరెడ్డి**

**వరంగల్ సిటి అక్టోబర్28 ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణ కు పెద్ద దిక్కుగా ఉన్న పెద్ద ఆసుపత్రి గా పేరు గాంచిన ఎంజిఎం ఆసుపత్రి లో జరుగుతున్న వరుస సంఘటనలపై ప్రభుత్వం స్పందించి సూపరింటెం డెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె కిషోర్ కుమార్ ను తొలగించి మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి హరీష్ చంద్రరెడ్డిని వరంగల్ ఎంజిఎం సూపరిం టెండెంట్ ఇంచార్జీగా నియామిస్తూ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ ఎ.ఎస్. క్రిష్టినా చోంగ్తు ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పెద్ద ఆసుపత్రి ఎంజిఎం లో ఈ మధ్య జరిగిన పసిపిల్లల కు ఒకే ఆక్సిజన్ సిలిండర్ అమర్చుకొని పిల్లల తల్లిదండ్రులు పరిక్షల నిమిత్తం బయటికి తీసుకువెళ్ళిన సంఘటన, ఒక పెషెంట్‌కు రక్త నమూనకు వేరే రక్త నమూనకు సంబంధించిన రక్తాన్ని ఎక్కించడం, అలాగే ఒక శవానికి బదులు మరో శవాన్ని అప్పజె ప్పడం లాంటి వరుస సంఘటనలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంబంధిత అధికారుల ద్వారా ఆరా తీసి చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే మంగళవారం అధికారికంగా డాక్టర్ కె కిషోర్ కుమార్ ను తొలగిస్తూ మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి హరీష్ చంద్ర రెడ్డి ని ఎంజిఎం సూపరింటెండెంట్ పదవికి ఇంచార్జీ గా నియామిస్తూ ప్రభుత్వ కార్యదర్శి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.

# రానున్న రెండు రోజులు మొంథా తుఫాన్ ప్రభావం

**రాబోయే 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ బ్యూరో అక్టోబర్ 28 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి ప్రభుత్వ ఆదేశాల మేరకు వాతావరణ శాఖ హెచ్చరికల ననుసరించి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు జిల్లా ప్రత్యేక అధికా రులు ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారుల తో ముందస్తు జాగ్రత్త చర్యల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కారణంగా ఖరీఫ్ సీజన్ లో తుఫాన్ ప్రభావాన్ని బట్టి రెండు రోజులు రైతులు వరి కోతలు చేపట్టవదని, ఇప్పటికే వరి కోతలు చేపట్టిన రైతులు వరి తడవకుండా తర్పాలిన్ తో కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ పరిధుల్లో పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో టాం టాం వేయించాలని, అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి రైతులకు ముఖ్య సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. జిల్లాలోని రైతుల పంట విస్తీర్ణం, ఆ విస్తీర్ణంలో ఏ పంటలు,ఏ మేరకు వేశారో కూడా మండల్ అగ్రికల్చర్ అధికారులు నివేదికలు తయారు చేయాలన్నారు. తద్వారా వాటి ఆధారంగా పిపిసి సెంటర్లకి వరి ధాన్యం, జొన్న,మొక్కజొన్న,కాటన్ ఏ మేరకు , ఏ ఏ పిపి సి సెంటర్లకు రావచ్చు అనేది ముందస్తు ప్రణాళికలు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నివేదికలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి ఎప్పటికప్పు డు రైతులకు వరి కోతల చేపట్టుటల్లో మెలకువలు తెలియజేయాలని, పిపిసి సెంటర్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం పిపి సెంటర్లు 257 కాగా ఐకెపి సెంటర్లు 105 పిఎసిఎస్ 142 ఏపీ సీఎల్ 9, మెప్మా ఒకటి గా ఉన్నాయని ఈ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన తోపాటు ప్యాడి క్లీనర్స్, బాడీ మాయి చ్చర్ మిషన్స్ , టార్పాలిన్స్ గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, పిపి సెంటర్లలో ముందస్తు వైద్య సౌకర్యాల నిమిత్తం ఆశ వర్కర్‌తో పాటు ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి , వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డి సి ఓ నీరజ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎంఓ సురేఖ, డి ఎం మార్కెఫెడ్ రంజిత్, జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి, డియంఅండ్‌హెచ్‌ఓ సాంబశివరావు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త..** వరి ధాన్యం కొనుగోల లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపా రు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబరు 7330751364 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూ చించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లా డు తూ ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, పౌరసరఫరాలశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మొంథా.. ముప్పు!

**ఆకాశమంతా మేఘావృతం**

**అప్రమత్తమైనా అధికార యంత్రాంగం**

**కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కుప్పులపై కవర్లు**

**తెల్లవారుజామున తీరం దాటనున్న తుఫాన్**

**తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉందన్న వాతవారణశాఖ**

**ఇప్పటికే రైతులను అప్రమత్తం చేసిన అధికారులు**

**వరికోతలను నిలిపివేసిన రైతులు కేంద్రాల వద్ద రైతుల ఆందోళన**

అగ్నేయ బంగాళఖాతలంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా ఏర్పడి తీవ్ర వాయుగుండగా బలపడనున్నది. బుధవారం తెల్లవారుజామున తీరం దాటి పొరుగు రాష్ట్రమైనా ఆంధ్రప్రదేశ్లోకి చొరబడే నేపథ్యంలో తెలంగాణలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రత్తమైంది. తుఫాన్ తెలంగాణలోకి ప్రవేశిస్తే, తీసుకోవాల్సిన చర్యలతో పాటుగా రైతులను అలర్ట్ చేసింది. ఇప్పటికే వరి కోతలను నిలిపివేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి కుప్పుల పై కవర్లు కప్పడంతో పాటు తుఫాన్. దాటికి వరి ధాన్యంకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.

## పోలీసు అమరులకు ఘన నివాళి

నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

విధి నిర్వాహణలో తమ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరులకు నెక్కొండ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఘన నివాళ్లర్పించినట్లు ఎస్‌ఐ మహేందర్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల వారోత్స వాలలో భాగంగా ఓపెన్ హౌస్ ప్రోగ్రాంను నిర్వహించారు. అందుకుగాను విద్యోదయ స్కూల్ విద్యార్థులు హాజరయ్యారు. పోలీస్ స్టేషన్ ఫంక్షన్ ఏ విధంగా




జరుగుతుంది అనగా పిటీషన్ ఎక్కడ ఇవ్వాలి, ఇన్చార్జి రూమ్ ఎలా ఉంటుంది, రైటర్స్ రూమ్ ఎలా ఉంటుంది, ఎస్హెచ్ చాంబర్ ఎలా ఉంటుంది అదేవిధంగా పోలీస్ స్టేషన్ యొక్క విధులు, డయల్ 100 చేస్తే ఏ విధంగా ఫంక్షనింగ్ అవుతుందో వారికి చూపించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్స్ ఏ విధంగా రిపోర్టు అవుతాయి, షిటీమ్స్ ఏ విధంగా ఫంక్షనింగ్ అవుతాయో వాటి గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అమరులు ప్రజారక్షణ, శాంతి భద్రతల శ్రేయస్సు కోసం అలుపెరుగని కృషి చేసి అశువులు బాసిన పోలీసుల అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి ఆశయ సాధనకు అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేత

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో 2025-26 సంవత్సరానికి గాను వ్యవసాయ శాఖలో సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ పథకం ద్వారా సబ్సిడీలో వ్యవసాయ పనిముట్ల అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ



అధికారిణి విజయనిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ పనిముట్లలో బ్యాటరీ స్ప్రేయర్లు-2496, పవర్ స్ప్రేయర్లు-452, రోటవేటర్లు-178, సీడ్ కం ఫర్టి డ్రిల్స్ -36, డిస్క్ హారో/ఎంబి ప్లవ్స్-222, బండ్ ఫార్మర్స్-9, పవర్ వీడర్స్-17, బ్రష్ కట్టర్స్-33, పవర్ టిల్లర్స్-25, స్ట్రా బౌలర్స్-29 అందుబాటులో ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు 50శాతం, ఇతరులకు 40శాతం రాయితీ ఉందని తెలిపారు. ఈ వ్యవసాయ పనిముట్లకై రైతులు పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, ట్రాక్టర్ ఆర్.సితో దరఖాస్తు చేసుకోవాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గ్రామాల్లో పరిపాలన అస్తవ్యస్తం

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్28,ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా తయారైందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న అన్నారు. మంగళవారం వెలిశాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలను గాలికి వదిలేశారని, గ్రామాల్లో కనీస వసతులు లేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారంకై ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దుడ్డెల రామ్మూర్తి, గణేష్, జోగ్యనాయక్, నర్సింహరావు, గోవర్ధన్, మల్లయ్య, బ్రహ్మం, లచ్చిరాం పాల్గొన్నారు.




## రేపటినుంచి కేయూ మైదానంలో అంతర్ కళాశాలల అథ్లెటిక్ మీట్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల అథ్లెటిక్ మీట్ కాకతీయ యూనివర్సిటీ మైదానంలో ఈనెల 30నుండి 31వ తేదీ రెండు



రోజులపాటు నిర్వహించనున్నట్లు కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై వెంకయ్య తెలిపారు. ఈ క్రీడా పోటీలకు ఉమ్మడి వరంగల్ ఖమ్మం ఆదిలాబాద్ జిల్లాల నుండి కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని మహిళలు, పురుషులు వివిధ క్రీడలలో పాల్గొననున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించిన ట్రాక్ మార్కింగ్ సెక్టార్స్ మార్కింగ్ పూర్తిచేసుకుని అదేవిధంగా క్రీడాకారులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్.కుమారస్వామి పత్రికా ప్రకటనలో తెలిపారు.

## కేయూ మాదకద్రవ్య రహిత ప్రాంగణం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త :

"కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్ మాదక ద్రవ్య రహిత ప్రాంగణమని" కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజ్ (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ అధ్యక్షతన, కళాశాల సెమినార్ హాల్ లో"సంక్షేమ శాఖ, మాదక ద్రవ్య నియంత్రణ విభాగం మరియు కె.యూ. ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల" సంయుక్త నిర్వహణ లో




నిర్వహించిన"నషా ముక్త్ భారత్ అభియాన్" 5వ వార్షికోత్సవం"మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాలకమండలి సభ్యురాలు డా.అనితా రెడ్డి మాట్లాడారు. డా.అప్పయ్య, జె.జయంతి, మాదక ద్రవ్య నియంత్రణ విభాగం డీఎస్పీ రమేశ్ కుమార్, ఎస్ఐ రవీందర్, కె.యూ. ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్. రమణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ. నారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా.ఆసిం ఇక్బాల్, డా.చి.రాధిక, కె.సుమలత, డా.వి.మహేందర్, సూపరింటెండెంట్ ప్రభాకర్, డా. విజయ్, కల్పనాదేవి, కుమారస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.డి.శిలాజా, ఎం.సౌజన్య, జిల్లా అధికారులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు చురుకుగా పాల్గొని, మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే తమ ప్రతిజ్ఞను పునరుద్ఘాటించారు.




## జనగామలో రెండుబైక్‌ల చోరీ

జనగామ టౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలో బైక్‌ల చోరీలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఈనేపథ్యంలో సోమవారం రాత్రి రెండు వేర్వేరు ప్రాంతాల్లో గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌లు దొంగిలించిన సంఘటనలు నెలకొన్నాయి. మంగళవారం బైక్‌లు పోయిన బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ పట్టణంలోని గుండ్లగడ్డలో నివసించే కావటి అనిల్‌కుమార్‌కు చెందిన టీఎస్ 27 జి 3806 రాయల్ ఇన్‌ఫీల్డ్ బ్లాక్ కలర్ బైక్‌ను, అదేవిధంగా ధర్మకంచ ప్రాంత నివాసి అయిన జాలిగం మహేష్ కు చెందిన టీఎస్ 27 ఎ0367 నంబర్‌గల పల్సర్150 బ్లాక్ కలర్ బైక్‌ను సోమవారం రాత్రి ఇరువురు బాధితులు వారి ఇంటిముందు పార్కు చేసి మంగళవారం ఉదయం బయటకు వచ్చి చూడగా బైక్ కనపడలేదని, చుట్టుపక్కల వెతికినా కూడా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, పోలీసులు బైక్‌ల చోరీపై కేసునమోదు చేసినట్లు సమాచారం.

## ట్రయల్స్ అటెండ్ కాని నిందితునికి జైలుశిక్ష

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్28,ప్రభాతవార్త:

మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో ఫోక్సో చట్టం కింద నమోదు అయిన కేసులో నిందితుడుగా ఉన్న బయ్యారం మండలం వెంకట్రాంపురంకు చెందిన ముదిరెట్టి వెంకటేష్‌పై విచారణ నిమిత్తం సమన్సు జారీ చేసిన తర్వాత కూడా కేసు ట్రయల్స్‌కు హాజరుకాకుండా కోర్టుకు గైర్హాజరు కావడంతో జిల్లా జడ్జి నిందితునికి వారెంట్‌పై జైలుకు పంపించినట్లు మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

## ఉద్యోగులు నూతన టెక్నాలజిని అలవర్చుకోవాలి

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్28,ప్రభాతవార్త:

సమాజంలో మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా ఉద్యోగులు నూతన టెక్నాలజిని అందిపుచ్చుకొని బాధ్యతతో విధులు నిర్వహించాలని మున్సిపల్



కమిషనర్ రాజేశ్వర్ అన్నారు. స్థానిక మున్సిపలిటిలో వార్డు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డోలి సంధ్య గ్రూప్-2లో ఎన్నికై ఖమ్మం జిల్లాకు డిప్యూటి తహశీల్దారుగా వెళ్తున్న సందర్భంగా మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి అనుసంధానంగా మంచి సేవలను అందించినప్పుడే మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, సాయిరాం, ప్రవీణ్, సింగు రమేష్, రమేష్, రహమాన్, రంజిత్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

## 2025 నోబెల్ బహుమతి గ్రహీతలు వారి సేవలు అనే అంశంపై కేజీబీవీ లో సదస్సు

ధర్మసాగర్ అక్టోబర్ 28 (ప్రభాత వార్త):

ధర్మసాగర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మంగళవారం 2025 నోబెల్ బహుమతి గ్రహీతలు వారి సమాజానికి చేసిన సేవలు అనే అంశంపై మంగళవారం ఒక ప్రత్యేక ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన సృజనాత్మకత సామాజిక చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేజీబీవీ ప్రిన్సిపాల్ మాధవి అధ్యక్షత వహించారు. జన విజ్ఞాన వేదిక పర్యావరణ ఉపసమితి కన్వీనర్ ధర్మప్రకాశ్ ప్రధాన వక్తగా పాల్గొని భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం వైద్యం సాహిత్యం శాంతి ఆర్థిక శాస్త్రం విభాగాల్లో నోబెల్ బహుమతుల ప్రాధాన్యతను వివరించారు. 2025 నోబెల్ బహుమతి గ్రహీతల పరిశోధనలు ప్రపంచాన్ని మరింత సుస్థిరంగా శాంతియుతంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ప్రిన్సిపాల్ మాధవి జన విజ్ఞాన వేదిక ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందనలు తెలియజేస్తూ ఇవి గ్రామీణ విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ఉంటాయని అన్నారు.






## మండలంలో నూతన ఎంపిడీఓ విస్తృత పర్యటన

మహముత్తారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



నూతనంగా ఎంపీడీఓగా నియమితులైన నిశాంత్ మహముత్తారం మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలైనా జడ్పీహెచ్ఎస్ స్కూల్, ప్రైమరీ హెల్త్ సెంటర్, కస్తూరిబా బాలికల విద్యాలయంను సందర్శించారు. అదేవిధంగా తగు సూచనలు చేశారు. ఇటీవల టిజీపిఎస్‌సి గ్రూప్-1 సాధించి నియమితులైన ఎంపీడీఓ నిశాంత్‌ని జడ్పీ హెచ్ఎస్ ఉపాధ్యాయులు, కేజీబివి ఉపాధ్యాయులు సన్మానించారు. వారివెంట ఏపీఓ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

మహముత్తారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామంలో మంగళవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశి రాజ్ ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం పోలారం గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షునిగా పిట్టల సారయ్య(బాపు), ఉపాధ్యక్షునిగా మంద విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు రంజిత్, కార్యదర్శిగా వెల్పుల శ్రీకాంత్, కోశాధికారిగా బండి రాజేష్, అధికార ప్రతినిధిగా వెల్పుల సంతోష్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా మంద జనార్ధన్‌ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మంద సుధాకర్, నాయకులు ఏనుగు రాజేందర్, బోడ సదానందం, పారి పెల్లి ఎల్లయ్య, మునిమంద సమ్మయ్య, కట్ల సదవలి, కాల్వపల్లి లింగయ్య, కాల్వపల్లి రాజబాబు, వేల్పుల నారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు గాదె రవీందర్, కలవచర్ల రజాకర్, మారుపాక రాజేంద్రప్రసాద్, మాడం ప్రసాద్, కొండగొర్ల అశోక్, కొండ సుమన్, మంద సారంగపాణి, పంగ రవితేజ, మంద రాజేందర్ వేల్పుల శేఖర్, మచ్చ రాజు, పారుపల్లి శశి, మంద సిద్దు, వేల్పుల శంకర్, బోడ ముఖేష్, కాల్వపల్లి రజనీకాంత్, పిట్టల అశోక్, గాదె నవీన్, గాదె లక్ష్మీనారాయణ, నీలాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన

కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించారు. కార్యక్రమంలో కాపస్ కిసాన్ ఆప్ ద్వారా ప్రత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించారు. 'రైతు నేస్తం' కార్యక్రమానికి కాటారం రైతు వేదికలో భూపాలపల్లి డిఏఓ బాబురావు, మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్, ఎంఏఓ పూర్ణిమ, ఏఈఓలు రాజన్న, అస్మా, యోగిత, రాంబాబు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

**-రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెన్ జాయింట్ కన్వీనర్ వెంకట్ రెడ్డి**

మహముత్తారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మంత్రి శ్రీధర్‌బాబుపై మాజీ ఎమెల్యే పుట్ట మధు అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెన్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. మంత్రి ఓఎస్‌డి లెటర్ హెడ్ పేరు మీద సైబర్ క్రైమ్ జరిగితే దానిని సచివాలయంలో మంత్రి పేషీలో జరిగింది అని నిరాధరమైన ఆరోపణలు చేస్తు పుట్ట మధుకర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారన్నారు. పుట్ట మధుకర్‌కి దందాలు, సెటిల్మెంట్లు, హత్య రాజకీయాలు తప్ప మినిస్టర్ పేషి అంటే ఏమిటో కూడా తెలియదన్నారు. మంత్రి ఓఎస్‌డి లెటర్ హెడ్ మీద ప్రాజెక్ట్ ఇస్తామని నమ్మించి ఓ ఐటీ ఇంజనీర్ నుండి సైబర్ నేరగాళ్ళు 1.77కోట్లు కాజేసినట్లు మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే జూన్ 03 నాడు సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓఎస్‌డి రఘురామ్ శర్మ పిర్యాదు చేశారు అని తెలిపారు. తరువాత దానిని విచారణ చేసి సిసిఎస్ పోలీస్ వారికి బదిలీ చేశారు. ఈ విషయం పైన స్వయంగా మంత్రి ఓఎస్‌డి పిర్యాదు చేసినట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణా అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కష్టపడి లక్షలు కోట్లు పెట్టబడులు తీసుకు వస్తుంటే కేటీఆర్ ఆయన రాజకీయా చతురతని ఓర్వలేక పుట్టామధుతో ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకి మంత్రి ఫోబియా సోకింది అని తెలిపారు. పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబుపైన వారి సోదరులు శ్రీను బాబు పైన అనుచిత వాఖ్యలు మానకుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన బుద్ది చెపుతారు అని హెచ్చరించారు. కనీసం ప్రజాస్వామ్యం అంటే అవగాహనా లేని వ్యక్తి మంత్రి పైన నిరాధరమైన ఆరోపణలు చేయడం వారి కపట రాజకీయాలకి ఉదాహరణ అని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పేద ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తూ మంథని అభివృద్దిలో దూసుకు పోతుంటే చూసి ఓర్వలేక మళ్ళీ ఓడి పోతామన్నా భయంతో మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. లాయర్ దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణ ఎదుర్కొంటున్నా తమరిది మంత్రి గురించి మాట్లాడే స్థాయి కాదు అని అన్నారు. దుద్దిల్లా కుటుంబం త్యాగాల కుటుంబం అని మరితమరు రాజకీయా ఓనమాలు శ్రీపాద రావు దగ్గర నేర్చుకున్నారు అనే విషయం మర్చిపోయి మాట్లాడుతున్నారు అని తెలిపారు.



## ఐకేపి ఆధ్వర్యంలో నూతన ఎంపీడీఓకు ఘన సన్మానం

మహముత్తారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మహముత్తారం మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ నిశాంత్‌ను మంగళ వారం మహముత్తారం మండల ఐకేపి ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నూతన ఎంపీడీఓకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానింపజేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపిఎం వనిత, సీసీలు శ్రీనివాసరెడ్డి, రాంబాబు, ఎమ్మెస్ సిబ్బంది సలేందర్, వరలక్ష్మి పాల్గొన్నారు.

## కట్కం అశోక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

మహదేవపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త




మహదేవపూర్ మండలం బెగులూర్‌లో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కం అశోక్, ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో శరత్ మాక్సి జన్ ఐ ఆస్పత్రి వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ క్లబ్ అధ్యక్షులు ములకాల పోచమల్లు, పోలు మొండి, బుర్రి శివరాజ్, చల్ల తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు దోమల రాజేష్, మల్ల గౌడ్, ముల్కల తిరుపతి, ముల్కల సతీష్, రాసకట్ల శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో కోర్టుకు హాజరు కానీ ఇద్దరు రిమాండ్

మహదేవపూర్(పలిమెల), అక్టోబర్ 28, ప్రభాతవార్త

పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మయ్య, బౌతు వెంకటయ్యలు తమ మీద ఉన్న కేసులకు కోర్టులో సకాలంలో హాజరుకాలేదు. దీంతో మేజిస్ట్రేట్ వారి మీద వారెంట్ జారీ చేసినట్లు తెలిపారు. ఈమేరకు పలిమెల ఎస్సై జంగిలి రమేష్ వారిని పట్టుకొని మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు. దీంతో వారికి పరకాల సబ్ జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించినట్లు పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి..

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్**

**-చిదినేపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా బెల్లంకొండ గణేష్**

కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



కాటారం మండలం చిదినేపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సూచన మేరకు కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిదినేపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీని వేసినట్లు తెలిపారు.

-యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా బెల్లంకొండ గణేష్, ప్రధాన కార్యదర్శిగా కాయిరి శేఖర్, ఉపాధ్యక్షులుగా నీలాల సంపత్, కార్యదర్శిగా బౌత్ హిమాకర్, కోశాధికారిగా ఐనాల శ్రీధర్, అధికార ప్రతినిధిగా ఎల రంజిత్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా కోయ్యల సతీష్‌ని నియమిస్తున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడిసెల రాజిరెడ్డి, నర్సింగరావు మహేష్, తిరుపతిరావు, అంగడి వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి సమ్మయ్య, జూకంటి రమేష్, జాడి శ్రీధర్, అంతటి నారాయణ, బోనాల రమేష్, బోనాల సతీష్, ముత్యాల శంకర్, కాయిరి పోషమల్లు, మిట్టపల్లి రామ్మూర్తి, నగరపు వెంకటేష్, ఒడేటి బక్కయ్య, కొడాల రాజయ్య, బుగ్గారపు మధు, కొరకొప్పుల హరి, యూత్ కాంగ్రెస్ నాయకులు కోడి రవి, చీకట్ల శిరోజ్, ఎత్తిరాజీ గణేష్, బాసాని రాజు, రాజ శీను, అడ్డూరి రాజు, బాండ్ల ప్రవీణ్, నడికోట సాగర్, యంజాల కిరణ్, బాసాని నందు, నీలాల రవి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ తిరిగి అప్పగింత

మహదేవపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మహదేవపూర్ గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి దేవేందర్ అనే వ్యక్తి తనకు చెందిన రియల్ మి కంపెనీ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో మహదేవపూర్ పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవడంతో పోలీస్ వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆట్టి మొబైల్ ఫోన్‌ను గుర్తించినట్లు తెలిపారు. దీంతో మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ బాధితునికి మొబైల్ ఫోన్‌ను అప్పగించారు.

# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

**-30న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్**

**-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండలంలో భారీ ర్యాలీ**

మహాదేవపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో పదిహేను శాతం పైన నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేసిందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పైన చదువుతున్న విద్యార్థులు 14 లక్షల మంది పైగా ఉన్నారని వీరికి సంబంధించి రియంబర్స్మెంట్ రాకపోవడం వల్ల విద్యార్థులు, పైచదువులు చదువుకోవడానికి ఇబ్బందిగా మారిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని వారు కోరారు. మహాదేవపూర్ మండలకేంద్రంలోని ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఉన్నప్పటికీ మండలకేంద్రంలో హాస్టల్స్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేసి, మండల కేంద్రంలో చదువుకునే విద్యార్థులకు వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం సకాలంలో కల్పించి, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనల కార్యక్రమాలు, పోరాటాలు, నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ నెల 30న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సకినాల వికాస్, కాటారం సబ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు సాగర్, తరుణ్, ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ సభ్యులు సనఅయేషా,నయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డూరి శ్రీకాంత్ పార్థీవదేహానికి నివాళులుర్పించిన మాజీ ఎంపిపి

కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలో అడ్డురి శ్రీకాంత్ అనే యువకుడు గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకొన్న మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మృతుడి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చిన్న వయసులో గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం అని అన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట కొయ్యల రాజయ్య, దడిగెల శేఖర్, పందిర్ల రాజయ్య, పొలాస మల్లేశం, ఇజ్జగిరి రాజయ్య, ఆత్మకూరి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అడువాలపల్లెలో బీజీ-2 పత్తి పంట ప్రదర్శన

మల్హార్‌రావు, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మల్హార్‌రావు మండలంలోని అడువాలపల్లె గ్రామ రైతులు హాట్కర్ అఖిరామ్ నాయక్, హాట్కర్ హేమానాయక్ యొక్క పత్తి చేనులోనాథ్ బయోజీన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నాథ్ సంకేత్ బీజీ-2 పత్తి రకంపై రైతులతో పంట ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటి మేనేజర్ నాంపల్లి తిరుపతి గారు మాట్లాడుతు ఈ నాథ్ సంకేత్ బిజీ-2 హైబ్రిడ్ పత్తి ఈసంవత్సరం భారి వర్షాలను సైతం తట్టుకొని తెగుళ్లబారిన పడకుండా పచ్చగా ఉన్నాయని ఈవిత్తనాలు పెట్టని రైతులు బాధ పడుతున్నారని అన్నారు. అలాగే ఈ నాథ్ సంకేత్ బిజీ2 గులాబీ రంగు పురుగు మరియు రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా తట్టుకొని పంట కాపుకు వస్తుందన్నారు. ఈ పత్తి సాలు అచ్చుకు పెట్టకుండా డబ్బా అచ్చుకు పంట వేస్తే రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొంది లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ నాథ్ సంకేత్ పత్తి విత్తనాలు అన్ని ఫెర్టిలైజర్స్ షాప్‌లలో లభిస్తాయని ప్రతి రైతు తీసుకోగలరని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు 150మంది వరకు పాల్గొన్నారు. కంపెనీ డిస్ట్రిబ్యూటర్ బొమ్మ సమ్మిరెడ్డి మరియు డీలర్ బానోత్ శ్రీనివాస్ మరియు కంపెనీ ప్రతినిదులు ఎంఒ ఇప్పలపల్లి దేవేందర్, పి.జీవన్‌లు పాల్గొన్నారు.

## డివిజన్ అధికారిని కలిసిన మండల సర్వేయర్లు

చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలానికి చెందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లు మంగళవారం నర్సంపేట డివిజన్ అధికారిని కలిశారు. నర్సంపేట డివిజన్‌కు నూతన డీఐఓఎస్‌గా నాగభూషణం నియమితులయ్యారు. ఆయన ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన నేపథ్యంలో సర్వేయర్లు వెళ్లి ఆయనకు శాలువా కప్పి బోకే అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైసెన్స్ సర్వేయర్లు మొగిళి కేశవరెడ్డి, ఆరిగెల మల్లయ్య, మొగిళి జనార్ధన్‌రెడ్డి, బానోతు క్రాంతికిరణ్, జూలూరి శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

అసైన్డ్ భూముల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకులు బాబు అన్నారు. ఈ మేరకు రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని లింగగిరి గ్రామ పరిధిలో 259/1/1లో గుడిసెలు వేసుకున్నారన్నారు. కొన్ని సంవత్సరాలుగా పేదలు అట్టి భూముల్లోనే ఉంటున్నారన్నారు. ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు కొంత మంది బడా వ్యక్తులు కుట్ర పన్నుతున్నారన్నారు. ఇదే విషయంపై గతంలో సంబంధిత రెవిన్యూ అధికారులకు, పోలిస్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరోసారి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అర్హులైన వారికి పట్టాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



గ్రామాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయాలని డీపీఎం శంకర్ అన్నారు. మండలంలోని మందపల్లి, తెలంగాణ గ్రామీణ బ్యాంకులు బంగళవారం సిబిఆర్‌పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా మహిళా సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. ప్రతి మహిళా సభ్యురాలు పొదుపు చేయడం అలవర్చుకోవాలన్నారు. రుణాలు పొంది బకాయిలు లేకుండా పూర్తి స్థాయిలో చెల్లించాలన్నారు. మహిళా సంఘాలు ప్రతి వారం సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. పుస్తక నిర్వహణ తప్పకుండా వ్రాయాలన్నారు. బ్యాంకు మేనేజర్ సిద్దార్థ, ఏపీఎం రమేష్‌కుమార్, సీసీలు శోభ, సుజాత, శారద, వీవోఏలు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోని కలిసిన ఎక్స్ సర్పంచ్

నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



నెక్కొండ మండలం నూతన ఎంపీడీఓగా సోమవారం బాధ్యతలను చేపట్టిన యాసం లావణ్యని మాజీ నెక్కొండ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాదాసు రవి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత 20 నెలలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు పారిశుద్ధ్య నిర్వహణలో ఇబ్బందులు సిబ్బందికి కనీస వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న విషయాలు, కనీసం ట్రాక్టర్లకు డిజిల్ లేక గ్రామంలో తిరగలేక ఎక్కడ చెత్త అక్కడే పరిపాలించే వ్యవస్థ సరిగలేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు పలు అంశాలను ఎంపడివో దృష్టికి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల కార్యదర్శి సింగారపు గీతా బాస్కర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దొమ్మటి పురుషోత్తం, గొట్లకొండ మాలోతు వెంకన్న, అడ్వకేట్ మాలోతు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బానోతు నరేష్, మాలోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

**-ఉసిరిక చెట్టు వద్ద ప్రత్యేక పూజలు**

**-పండగ వాతావరణంలో వనభోజనాలు నిర్వహించుకున్న బ్రాహ్మణులు**

మహాదేవపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని,పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలమైన ఆదిముక్తీశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు నిర్వహించారు. ముందుగా ఆది ముక్తీశ్వర స్వామి వార్లకు లఘున్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్న పూజా జరిపారు. అనంతరం కార్తీక దామోదర స్వరూపమైన ఉసిరిక చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించారు. బ్రాహ్మణ కుటుంబ సభ్యులు అంతా కలిసి పండగ వాతావరణంలో వనభోజనాలు చేశారు. బ్రాహ్మణ సంఘం నాయకులు, అర్చకులు వారి కుటుంబీకులు పాల్గొన్నారు.

# సర్దార్150 వ ఐక్యత ప్రచారం ప్రారంభం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

కేంద్ర ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ ద్వారా వికసిత భారత్ పాదయాత్రలను నిర్వహించనుంది. ఈ పాదయాత్ర వివరాలనుమేర యువ భారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల నేడు ములుగులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఆ వివరాలు:భారత ఉక్కు మనిషిసర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం తరఫున కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత ద్వారా అక్టోబర్ 6వ తేదీన సర్దార్ 150 ఐక్యత మార్చి పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. భారతదేశం యొక్క ఖ్యాతిని చాటి చెప్పడం, మన ప్రజాస్వామ్య అంశాలని పరిపుష్టం చేయడంతో పాటుగా దేశం కోసం పాటుపడిన త్యాగధనులను స్మరించుకుంటూ యువతలో ఐక్యత భావాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష ్యంగా ఈ కార్యక్రమం రూపదిద్దుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఆలోచనను అనుసరించి రూపొందిన ఈ కార్యక్రమంలో కీలకమైన ప్రతి ఒక్కరిని యువత నుంచి వయో వృద్ధుల వరకు అందరూ పాలుపంచుకునేలా చేయనుంది. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని ముఖ్యంగా యువత ద్వారా స్పష్టంగా బలోపేతం చేస్తూ భారత జాతి నిర్మాణంలో శ్రమించిన జాతీయ నాయకులకి ఘన నివాళి అర్పించనుంది. ఐక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యత లను దేశ యువతలో పెంపొందించ చేయడము లక్ష ్యంగా చేపట్టిన ఈ దేశవ్యాప్త కార్యక్రమం లో భాగంగా భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన నేతల త్యాగాలను స్మరించుకోనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువత తమ దైనందిన సామాజిక జీవితంలో ఏక్ భారత్ , ఆత్మ నిర్భర్



భారత్ వంటి అంశాలను భాగం చేసుకునేలా ప్రోత్సాహం అందించనున్నారు. డిజిటల్ దశ లో ప్రారంభం ఈ ప్రచార కార్యక్రమం కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మంత్రి డాక్టర్ మన్సుక్ మాండవియ చేతుల మీదుగా అక్టోబర్ ఆరవ తేదీన డిజిటల్ రూపంలో ప్రారంభమైంది. ఈ డిజిటల్ విధానంలో సోషల్ మీడియా వ్యాస రచన, సర్దార్!!150 యంగ్ లీడర్స్ ప్రోగ్రాం క్విజ్ కాంపిటీషన్స్ ఉండనున్నాయి. ప్రచార దశ సర్దార్!!150 యూనిటీ మార్చ్ అనేది ఈ క్రింది దశల్లో దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారు.

1. జిల్లాస్థాయి పాదయాత్రలు ( అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు)అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో అన్ని జిల్లాల్లో మూడు రోజులపాటు 8 నుంచి పది కిలోమీటర్ల ప్రాంతాన్ని అనుసంధానం చేసేలా పాదయాత్రలు నిర్వహించనున్నారు. ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా హెల్త్ క్యాంప్స్, సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం పై ప్రసంగాలు డ్రగ్స్ రహిత భారత దేశం పై ప్రతిజ్ఞలు చేయనున్నారు. పాదయాత్రలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి లేదా విగ్రహానికి నివాళులర్పించడం ఆత్మ నిర్భరభారత్ ప్రతిజ్ఞ చేయటం ఏక భారత్ ఆత్మ నిర్వర్భారత్ వంటి వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు, సర్టిఫికెట్ల ప్రధానం ఉండనుంది. రాష్ట్రాల్లో మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని యువజన సర్వీసుల శాఖ మంత్రులు స్థానిక లోక్సభ, రాజ్యసభ సభ్యులను కలుపుకొని జిల్లా అధికారులు, మై భారత్, ఎన్సిసి అధికారుల సమన్వయంతో ఆయా జిల్లాల్లో పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఈ పాదయాత్రలను నిర్వహించి క్షేత్రస్థాయిలో ప్రజలచే బలమైన భాగస్వామ్యాన్ని కల్పించి శక్తివంతమైన నాయకత్వం రూపొందించేందుకు కృషి చేస్తారు. 2. జాతీయ మార్చ్ (నవంబర్ 26 నుంచి డిసెంబర్ 6 2025) సర్దార్ పటేల్ పుట్టిన ప్రాంతమైన కరంసద్ నుంచి కివాడియాలో ఉన్న స్టాచూ ఆఫ్ యూనిటీ వరకు 150 కిలోమీటర్ల మార్చ్ కొనసాగనుంది. పాదయాత్ర జరిగే అన్ని ప్రాంతాల్లో మేరా యువభారత్, ఎన్ఎస్ఎస్, ఇతర యువ నాయకులతో ముందస్తు కార్యక్రమాలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. భారతదేశం యొక్క విశిష్ట సంస్కృతిని సర్దార్ పటేల్ జీవితం రూపంలో 150 పిట్ స్టాప్ ల ద్వారా తెలియజేయనున్నారు. కేంద్ర మంత్రితో 150 మంది యువ నాయకులు ఈ పాదయాత్రలో కలిసి నడవనున్నారు. ప్రతిరోజు సాయంత్రం సర్దార్ పటేల్ యొక్క జీవితం, విజయాలని సర్దార్ గాథ పేరుతో సుప్రసిద్ధ స్కాలర్లు తెలియజేయనున్నారు. అన్ని రకాలైన రిజిస్ట్రేషన్, కార్యక్రమాలు మై భారత్ పోర్టల్ https://mybharat.gov.in/pages/unity!!march ద్వారా నిర్వహించబడతాయి. భారతదేశ వ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమాల్లో నమోదు చేసుకోవడానిక చారిత్రాత్మక అంశంలో భాగస్వామ్యం పంచుకోవడానికి ఆహ్వానించబడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మేరా యువభారత్ వరంగల్, కాకతీయ యూనివర్సిటీ, వివిధ విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ కార్యక్రమంలో మేర యువ భారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, డివైఎస్ఓ మాలోత్ సర్దార్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని, ఎన్ ఎస్ ఎస్ జిల్లా కన్వీనర్ ప్రసన్ కుమార్, కార్యక్రమానికి భారత ప్రభుత్వంచే నామినేటె చేయబడిన రమేష్ , రాజు నాయక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన

# ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఐపిఎస్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు జిల్లా కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి, ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మొదటగా జిల్లా ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతను కలిగి ఉండాలని, పక్షపాతం లేకుండా సమానత్వం పాటించాలని, బాధితులందరినీ ఒకే విధంగా చూడాలని అందరికీ న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీసి, ప్రతి కేసులోను తప్పనిసరిగా సాక్షులకు, ముద్దాయిలకు సమన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన



దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా జిల్లాలో ఇసుక అక్రమ రవాణ పైన నిఘా ఉంచాలని అన్నారు. చెక్ పోస్టులలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఇసుక అక్రమ రవాణా ను కట్టడి చేయాలని ఆదేశించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కుమార్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్, సిఐ ములుగు సురేష్, సిఐ వెంకటాపురం రమేష్, సిఐ పస్రా దయాకర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరునాగారం రాజ్ కుమార్, ఎస్ఐ మంగపేట సురేష్, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ వాజేడు సతీష్ , ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్, ఐటీ కోర్ టీం, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విజిలెన్స్ వారోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



తెలంగాణ రాష్ట్రంలో అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు, వారం రోజులపాటు చేపట్టిన విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దివాకర టి.ఎస్ విజిలెన్స్ అవగాహన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, విజిలెన్స్ అధికారులు, ఉద్యోగస్తులతో ప్రతిజ్ఞ చేయించినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. విజిలెన్స్ టోల్ ఫ్రీ నెంబర్ 14432, ఎక్స్, ఇన్స్టాగ్రామ్, సోషల్ మీడియా అకౌంట్లను ఉపయోగించు కోవాలని ప్రజలకు సూచించినారు..

## ఉత్తమ ఎస్సైగా వెంకటేశ్వరరావు ఎంపిక

### ఎస్సై వెంకటేశ్వరరావుని అభినందించిన జిల్లా ఎస్పీ శబరీష్ పి ఐపిఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారానే పోలీసులకు అత్యుత్తమ గుర్తింపు లభిస్తుందనే దానికి ప్రతీకగా ములుగు ఎస్సై వెంకటేశ్వరరావుకి గుర్తింపు దక్కింది. మంగళవారం నిర్వహించిన నెలవారి సమీక్షలో భాగంగా అత్యుత్తమ సేవలు కనబరిచిన ములుగు ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వరరావు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ నగదు రివార్డ్, ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఉత్తమ ఎస్ఐగా ఎంపికైన ములుగు ఎస్ఐ ని అడిషనల్ ఎస్పీ శివ ఉపాధ్యాయ, ములుగు డిఎస్పి రవీందర్, ములుగు సిఐ సురేష్, ఇతర అధికారులు ఎస్సై వెంకటేశ్వరరావును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆకతాయిలు వేధిస్తే మోనం వద్దు

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాత వార్త,**

మహిళలు, విద్యార్థినులను ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీ టీం పోలీసులకు సమాచారం ఇవ్వాలని షీ టీం సబ్ ఇన్స్పెక్టర్ మోనిక కోరారు. వెంకటాపూర్ మండలం పాలంపేట జిల్లాపరిషత్ సెకండరీ స్కూల్ యందు విద్యార్థిని విద్యార్థులకు డయల్ 100, సైబర్ క్రైమ్, టీ సేవ్ యాప్తో పాటు షీ టీం సేవలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. వేధింపులు ఎదురైతే మోనంగా ఉండొద్దని, 87125 76528కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ కానిస్టేబుల్ చైతన్య, నవ్య, యశోద, ఆలేఖ్య పాల్గొన్నారు.



# కల్లు గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

**నవంబర్ 8న జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా మహాసభను జయప్రదం చేయండి.**

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్**

గోవిందరావు పేట ప్రభాతవార్త

ఏజెన్సీ పేరుతో కల్లుగీత వృత్తిని దెబ్బతీయడం సమంజసం కాదని, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. గోవిందరావుపేట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం కాసాగాని స్వామి గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుండెబోయిన రవి గౌడ్. బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గత 25సంవత్సరాల నుండి ఏజెన్సీలో వృత్తి చేస్తున్న కల్లుగీత కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి సొసైటీలను పునరుద్ధరణ చేయాలని,



సంక్షేమ పథకాలు అందించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ఏజెన్సీలో రద్దు చేయబడిన సొసైటీలను పునరుద్ధరణ చేయాలని వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ఆరోజు మాట్లాడడం జరిగిందని వారన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న కల్లుగీత కార్మిక సమస్యల పైన స్పందించకపోవడం సమంజసం కాదని వారన్నారు. 25 సంవత్సరాలుగా ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోకుండా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని వారన్నారు. తక్షణమే ఏజెన్సీ సమస్యపై ముఖ్యమంత్రి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు అన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో పోరాటాల కు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కొరకు నవంబర్ 8న ములుగు జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా సదస్సుకు గోవిందరావుపేట మండలం నుండి అధిక సంఖ్యలో గీత కార్మికులు హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేజీ కేస్ .జిల్లా గౌరవ అధ్యక్షులు పంజాల శ్రీనివాసు గౌడ్, జిల్లా కమిటీ సభ్యుడు రంగు సత్యనారాయణ గౌడ్, పాల్గొన్నారు.

**కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక.**

మండలంలో మార్కెట్ కార్యాలయంలో, నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. సంఘంమండల అధ్యక్షులుగా రుద్రబోయిన మల్లేష్ గౌడ్, కార్యదర్శిగా వత్సవాయి సారయ్య గౌడ్.. మండల గౌరవ అధ్యక్షులు గా ధోనికేలరాఘవులు గౌడ్. ప్రధాన కార్యదర్శి గా బండపల్లి సాంబయ్య. సహాయ కార్యదర్శి గా చౌగాని ఆంజనేయులు గౌడ్. ఉపాధ్యక్షులు గా మెరుగు సుధాకర్ గౌడ్ జక్కు వేణుగోపాల్ గౌడ్. జక్కు రాజు గౌడ్ కాసగాని బిక్షం గౌడ్. మద్దెల ఐలుమల్లు గౌడ్. కొక్కెర్ల శ్రీనివాస్ గౌడ్. జక్కు రాజుమొగిలి గౌడ్ పెరుమాండ్ల మొగిలి గౌడ్. అన్నపురం సదయ్య. మాచర్ల రమేష్ గౌడ్ బోడిగె రంజిత్ గౌడ్ తో పాటు 35 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

ప్రభాత వార్త వాజేడు



తెలంగాణ రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జగన్నాపురంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు కాళీ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరు విశ్వనాథ ప్రసాద్ రాజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శీనన్న మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాట్ల సీతారామరాజు, వత్సవాయి జగన్నాధరాజు, కాకర్లపూడి కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షుడు సర్వేశ్వరరావు, చెన్నం ఎల్లయ్య, ఖాజావలి, భరత్, శ్రీనాథ్, చిక్కుడు వెంకటేశ్వర్లు, డ్యాని, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## దాసరి కుటుంబానికి మంత్రి సీతక్క అండ

గోవిందరావుపేట ప్రభాతవార్త



దాసరి సుధాకర్ కుటుంబానికి, అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్క ఉన్నారు. గత వారం రోజుల క్రితం, కోటగడ్డ గ్రామానికి చెందిన, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్ తండ్రి అయిన వీరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మేడారం పర్యటనలో భాగంగా, మండలానికి చేరుకున్న మంత్రి సీతక్క సోమవారం 9:00 రాత్రి సమయంలో కోట గడ్డ గ్రామానికి వెళ్లి, సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుధాకర్ కి నేను అండగా ఉన్నానని, అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తూ ఉంటానని సుధాకర్ కి నేనున్నానని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు. అనంతరం వీరయ్య చిత్రపటానికి సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచంద్ ర్, ములుగు జిల్లా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పులిగుజ్జు వెంకన్న, కృష్ణ, ఏనుగు శేఖర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, ప్రభాకర్, భూక్య సుమలత, నాగమణి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ.

మంగపేట అక్టోబర్28, ప్రభాతవార్త.



మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఆరోగ్య కేంద్రంలోని ప్రసూతి గదిని పరిశీలించి ఆరోగ్య కేంద్రంలో డెలివరీలను నిర్వహించాలని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారునికి ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని గదులను పరిశీలించి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యసేవాన్ని అందించాలని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను 100శాతం చేయాలని వైద్యాధికారులు , సూపర్వైజర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచి ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇస్తూ ,లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం వైద్యాధికారిని డాక్టర్ స్వప్నిక ఆరోగ్య కేంద్రంలోని ఐఎల్ఆర్, బేబీ వామ్మర్ రిపేర్ చేయాలని డిఎంఎండిహెచ్వో కి విన్నవించారు వెంటనే స్పందిస్తూ పరికరాలను రిపేర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార ప్రోగ్రాం అధికారి వైద్యులు శ్రీకాంత్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణధీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ స్వప్నిక , మానటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్టాఫ్ నర్స్ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బి ఎం సి అధ్యక్షుడిగా ఆవుల నరేష్

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 28 :



బి ఎం సి (బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీ) నూతన అధ్యక్షుడిగా ఆవుల నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో . అధ్యక్షులు, గా ఆవుల నరేష్. ఉపాధ్యక్షులుగా మాచర్ల శ్రీనివాస్. కార్యదర్శిగా గొల్లపల్లి అంజలి. కమిటీ సభ్యులుగా సంపూర్ణ అన్నపూర్ణ .ఉషారాణి. ముత్తయ్య. లను సభ్యులు, గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుతమ అభిప్రాయాలు వెల్లడించారు. సమావేశంలో గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని రోడ్ల మరమ్మత్తులు శానిటేషన్ తాగునీటి సమస్య పర్యావరణ పరిరక్షణ, శుభ్రతా కార్యక్రమాలు, చెట్లు నాటే కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సభ్యులు సూచించారు. పాల శీతల కేంద్రానికి మరమ్మత్తులు. కావాల్సిన ఫర్నిచర్ . భవనం కు పెయింటింగ్ కోసం కృషి చేస్తామన్నారు. సభ్యుల తాంపల్లి కుమారి, సి.కె.కళ, చింతలపల్లి గ్రామాల ప్రతినిధులు, గాంధీనగర్ ఇతర ప్రాంతాల సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

# పాఠశాలల పర్యవేక్షణ సమర్థవంతంగా జరగాలి

**ఎంఈఓ. మేనక**

మంగపేట అక్టోబర్28, ప్రభాతవార్త

మంగపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి పాల్గొని మండల పరిధిలోని పాఠశాలల పనితీరును సమీక్షి ంచడం జరిగింది .ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యాభివృద్ధి కొరకై వివిధ ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని, విద్యార్థుల ప్రతిభను మరింతగా పెంచే విధంగా తెలుగు, ఇంగ్లీష్, గణితం, సైన్స్ సబ్జెక్టులలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు విధిగా వారి పరిధిలోని ఒక పాఠశాలను సందర్శించి ,తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఆప్ నందు పాఠశాల పనితీరు, ఉపాధ్యాయుల బోధన విధానం ను అప్లోడ్ చేయాలని, విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల హాజరు ను సమీక్షి ంచాలని ఆదేశించడం జరిగింది. ఎఫ్.ఆర్.ఎస్.ఆప్ నందు విద్యార్థుల హాజరు 100శాతం నమోదు అయ్యేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని ,అలాగే ఉపాధ్యాయుల హాజరు కూడా ఆప్ నందు తప్పనిసరిగా ఉండాలని, వర్క్ అడ్జస్ట్మెంట్ కింద ఏ పాఠశాలకు సర్దుబాటు చేశారో అట్టి పాఠశాలలో మాత్రమే ఎఫ్.ఆర్.ఎస్. ఆప్ నందు హాజరు నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది. ఉపాధ్యాయులు అందరూ టీచర్ డైరీ రాయాలని దాని ఆధారంగా బోధనా పద్ధతులను మెరుగు పరచుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి యొక్క జవాబు పత్రాలను తదుపరి సందర్శనలో చూడటం జరుగుతుందని అన్నారు. అలాగే పాఠశాలల వారిగా ఉపాధ్యాయుల సంఖ్య విద్యార్థుల సంఖ్య ఎలా ఉంది అనేది కూడా ప్రధానోపాధ్యాయులతో సమీక్షి ంచడం జరిగింది. పాఠశాలల్లో పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని, భౌతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగం చేయాలని సూచించారు. సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్షం రాజు, సి.ఎం.ఓ.సాంబయ్య , ఉల్లాస్ కో ఆర్డినేటర్ కృష్ణబాబు , పొదెం మేనక తదితరులున్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల అక్టోబర్ 28 (ప్రభాతవార్త)*

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు. మంగళవారం నడికూడ మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయ న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని, దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయ న తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. రైతులకు గన్ని సంచుల కొ రత, ఇతరత్రా సమస్యలు



ఉంటే నేరుగా తనకు ఫోన్ చేయాలని ఆయన కోరారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఏ గ్రేడ్‌కు రూ. 2389, కామన్ రకానికి రూ.2369ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం తేమ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, ఐకెపి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యని బలోపేతం చేయాలి

పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు

*అక్టోబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:మంగళవారం హనుమకొండ వికలాంగుల వసతి గృహం లో గుర్రం అజయ్ అధ్యక్షతన పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో అనేక కొడతలు ఉన్నాయని ప్రభుత్వ స్కూల్లల్లో క్లాసులు చెప్పడానికి టీచర్లు లేరని మూత్రశాలలు సరిగ్గా లేవని రాష్ట్రంలోని 5000 స్కూళ్లలో కరెంటు లేదని రాను రాను విద్యార్థులు లేరని నెపంతో పాఠశాలను మూసి వేస్తున్నారని ఈరోజు యూనివర్సిటీలు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నాయని, కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థుల దగ్గర 12000వేలు రూపాయలు మెస్ చార్జీల ఫీజులు వసూలు చేస్తున్నారని చార్జీలు తగ్గించాలని, క్యాంపస్ సీటు వచ్చిన గర్ల్స్ బిటెక్ వాళ్లకి హాస్టల్ ఇవ్వట్లేదని వారికి హాస్టల్ వసతి కల్పించాలని, యూనివర్సిటీలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు ద్వారా నిరుపేదలు ఇబ్బంది పడుతున్నారని వేయిల ఫీజులు కట్టలేక పోతున్నారని తక్షణమే సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని కోరారు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మహేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు ఎంబర్స్మెంట్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు





దూరమైతున్నారని అంతేగాక డిగ్రీ పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని ఇందువల్ల ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్నాయని అందులోని భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తుందని పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని లక్ష్యంతో పాలకవర్గాలు ఈరోజు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్.ఈ సమావేశంలో జిల్లా నాయకులు వి.రాజేష్, సంపత్, ఏ.అనిల్, కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాశి స్విఫ్ట్ పత్తి పంటపై రైతు మెగా క్షేత్ర ప్రదర్శన

*పరకాల అక్టోబర్ 28 (ప్రభాత వార్త)*

పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో రైతు రహీం పత్తి చేనులో సాగు చేసిన రాశి సీడ్స్ యొక్క రాశి స్విఫ్ట్ పంటపై రాశి కంపెనీ రైతు మెగా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచారం,గట్ల కానిపర్తి, సీతారాంపురం కొకొండ, ధర్మారం గ్రామాల నుండి దాదాపు 350 మంది రైతులు పాల్గొని పంటను సందర్శించారు. రాశి సీడ్స్ టెరటరీ మేనేజర్ పవన్ రెడ్డి రాశి స్విఫ్ట్ పంట వివరాలను రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాశి షిఫ్ట్ అనే హైబ్రిడ్ పత్తి తొందరగా కాపు వచ్చే రకం అని,ప్రతికూల వాతావరణ పరిస్థితులను కూడా తట్టుకొని ఎక్కువ కాయలను నిలుపుకొని రైతులకు అత్యధిక దిగుబడిని ఇచ్చే రకమని



రైతులకు తెలిపారు. ఇందులో భాగంగా రైతు రహీమ్ ను కంపెనీ మేనేజర్ పవన్ రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ పి ఓ శ్రీనివాస్, విజయచందర్, దేవేందర్ డీలర్ లు పాల్గొన్నారు.

## ఒకరి రక్తదానం.. ముగ్గురికి ప్రాణదానం

పరకాల సీఐ క్రాంతికుమార్

*పరకాల అక్టోబర్ 28 (ప్రభాత వార్త)*

)ఒక్కరు రక్త దానం చేస్తే ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని పరకాల సీఐ క్రాంతికుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పరకాల పట్టణంలోని డీపీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం క్రాంతికుమార్ మాట్లాడుతూ అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. రక్తదానం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమమన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షి ంచడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ కేసులు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి తదితర జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, ప్రాణాలను కాపాడటంలో తమవంతుగా ముందుండాలన్నారు. యువత భవిష్యత్తులో పోలీసు శాఖలో ఎ ని చే య ా ల ని ఆకాంక్షి స్తున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో



సమాజ శ్రేయస్సు,నేరాల నియ ంత్రణలో పోలీసులకు సహకరిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.పోలీసు అమ ˘వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకొచ్చి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 140 యూనిట్ల రక్తం సేకరించారు. శాయంపేట, ఆత్మకూర్ సీఐ లు , ఎస్సైలు , ఆర్.ఎస్సైలు, పోలీస్

## ఐకెపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*హసన్ పర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త.*

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలం మడిపల్లి, పెంబర్తి గ్రామంలో మంగళవారం వడ్ల కొనుగోలు( ఐకెపి )కేంద్రాలను మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి లు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరుక.పూల/ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు సొం ం చరణ్ తేజ/మ డిపల్లి మాజీ స ర్పంచులు శ్రీం ాములు,చిర్ర విజయ్ కుమార్ ,గ్రామ అధ్య



క్షుడు మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్/ కొయ్యడ. సునీల్, సొరం సుధాకర్, అధికారులు రైతులు పాల్గొన్నారు.





## ఘనంగా ముఖ్యనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

*ధర్మసాగర్ అక్టోబర్ 28 (ప్రభాతవార్త):*



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంముప్పారం గ్రామంలోని పురాతనమైన శ్రీ ముఖ్యనాథస్వామి ద్వితీయ వార్షికోత్సవం ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీ ముఖ్యనాథేశ్వరీ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.అదే విధంగా పెద్ద ఎత్తున భక్తులు మహ రుద్ర హోమం నిర్వహించారు.తదనంతరం అన్నదానం కార్యక్రమం కూరపాటి హాస్పిటల్స్ వారు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేధ పండితులు దేవస్థానం ట్రస్ట్ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ తో అన్నదాత ల్లో ఆందోళ

*(పరకాల ప్రభాత వార్త )*

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసిన వరి పంట కోత దశకు చేరుకున్న సమయంలో మొంథా తుఫాన్ వల్ల కురుస్తున్న వర్షంతో రైతులు తీవ్రఆందోళనకు గురవుతున్నారు. ఈ తుఫాన్ కారణంగా పరకాల మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం రాత్రి ఓ మోస్తారు వర్షం కురిసింది. ఈ ఏడాది వానాకాలం పంట పలుగ్రామాల్లో కోతదశకు చేరుకున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో రైతులు కోతలు ముగించుకొని తేమశాతం కోసం రహదారులు, కల్లాలలో ధాన్యం రాశులను అరబెట్టుకొన్నారు.గిట్టుబాటు ధరలకు ధాన్యమును విక్రయించుకొని లబ్ధి పొందుదామని అన్నదాతలు ఆనంద పడుతున్న సమయంలోమొంథా తుఫాన్ రైతులను కలవరపెడుతుంది. సోమవారం రాత్రి ఓ మోస్తారు వర్షం కురవడంతో కల్లాలు, రహదారుల పై ఆరబెట్టి ఉన్న ధాన్యం రాశులు తడవకుండా రైతులు పట్టాలు కప్పి తగుచర్యలు తీసుకున్నారు. అదే విధంగా పత్తి, వరి కోత దశలో ఉన్న సమయంలో తుఫాన్ ప్రభావంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతిఏటా పంట దిగుబడి వచ్చే సమయంలో తుఫాన్లు సంభవించడం వలన పంటల పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా మహిళా డైరీ ఏర్పాటు

*పరకాల అక్టోబర్ 28( ప్రభాత వార్త)*

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా పరకాల మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారంహన్మ కొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సొసైటీ డైరీ ) సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సొసైటీ సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. పరకాల మహిళా డైరీ గురించి పూర్తిగా అవగాహన కల్పించిన తర్వాతే ప్రారంభిస్తామని అన్నారు. చట్ట ప్రకారం, ప్రభుత్వనిబంధనల ప్రకారం డైరీ ని ఏర్పాటు చేస్తేనే ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ సంస్థల నుండి సబ్సిడీ నిధులు రావాలంటే సభ్యత్వం వాటాధనం మూలధనం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం సొసైటీకి దామెర మండలం కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించామన్నారు. మెజార్టీ కుటుంబాలను డైరీ సొసైటీలో చేర్పించుకోవాలని,తొలుత పరకాల, నడి కూడ మండల కేంద్రాలలో పాలసేకరణ జరుగుతుందని, సొసైటీ సభ్యుల కు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. గేదెల పెంపకం, పాల సేకరణ, దాన, పశుగ్రాసం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. డైరీ సొసైటీలో భాగస్వాములై, సొసైటీ పరిధిలో ఎక్కువ మహిళలను చేర్పించాలన్నారు. ఈ సమావేశంలో హన్మకొండ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మెప్మా అధికారులు, డిసిఐ అధికారులు, ఏపీఎంలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల శ్రేయోభిలాషులు పోలీసులు

**- సమాజ క్షేమం కోసమే**

**పోలీసుల నిరంతర శ్రమ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త :** తమ కుటుంబ క్షేమమంకన్నా సమాజ క్షేమం, వారి భద్రతకోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని, పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలోని గాయత్రీ ఫంక్షన్‌హాల్ మంగళవారం ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా హాజరై ప్రారంభించారు. ఈ ఓపెన్ హౌస్ వీక్షించేందుకు నగరంలోని పలు విద్యాసంస్థల నుండి వచ్చిన విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధులు, వారు వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, అలాగే బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది చిన్నారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమంకన్నా సమాజ క్షేమం, వారి భద్రతకోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని, పోలీసులను మీ స్నేహితులుగా భావించాలని, ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను మరువద్దని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ బి. రాజ మహేంద్రనాయక్, ఏసీపీ పండేరి చేతన్, సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ తనిఖీలు

**వరంగల్ క్రైం అక్టోబర్ 28 ప్రభాతవార్త**



మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా మంగళవారం వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ సతీశ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. జాగిలాల సహాయంతో అనుమానిత వ్యక్తులు, వారి బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతు మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీ ల్లో ఆర్. ఐ శివ కేశవులు, ఆర్. ఎస్. ఐ లు పూర్ణ, మనోజ్, నాగరాజు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**అడిషనల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మదన్మోహన్ రావు**

**వరంగల్ సిటీ అక్టోబర్ 28 ప్రభాతువార్త**




ఎయిడ్స్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు అవసరమని అడిషనల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మదన్మోహన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా వై ఆరోగ్యశాఖ ఉమ్మడి జిల్లా వరంగల్ ఎయిడ్స్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మదన్మోహన్ రావు, డాక్టర్ శ్యామ్, డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ హిమబిందు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ నియంత్రణ నివారణ చేయడంలో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని కోరారు. జిల్లాలో అంచనా వేయబడిన అన్ని హెచ్ఐవి కేసులు డిసెంబర్ 31 లోగా సాధించాలని ఇప్పటివరకు 82శాతం సాధించడం జరిగిందని మిగతా శాతాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రతి ఒక్కరూ ఎయిడ్స్పై అవగాహన కల్పిస్తూ సస్పెక్టెడ్ కేసులను, పరీక్షలు నిర్ధారిస్తూ పాజిటివ్ వచ్చిన పేషంట్లకు ఏ ఆర్ టి కి 100శాతం పంపించాలని తెలిపారు. హెచ్ఐవి తో జీవించే వారికి క్షయ వ్యాధి వచ్చే అవకాశం 90శాతం ఉన్నందున ప్రతి ఒక్క హెచ్ఐవి కేసుకు తప్పనిసరిగా టీబీ టెస్ట్ చేయించాలని తఅన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎయిడ్స్ డిస్ట్రిక్ట్ సూపర్వైజర్ రామకృష్ణ, కమలాకర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

## పన్ను వసూళ్లలో వేగం పెంచాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**వరంగల్ సిటీ అక్టోబర్ 28 ప్రభాతవార్త**

పన్ను వసూళ్లలో వేగం పెంచాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించి పన్ను వసూళ్లన్ను వసూళ్ల పురోగతిపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని పెండింగ్ పన్నులను వసూలు చేయడం ద్వారా బల్దియా ఆర్థిక స్థితి బలపడుతుందని పేర్కొన్నారు. ప్రతి వార్డు పరిధిలో పన్ను చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించి, 100 శాతం వసూళ్లను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ఆస్తి పన్నుతో పాటు నీటి , ఇతర పన్నులను సేకరించాలని, అందుకు ఆర్ ఓ లు, ఆర్ ఐ లు నిత్యం పర్యవేక్షి ంచాలని అన్నారు. నవంబర్ చివరి నాటికి కనీసం 45 శాతం పన్నులు వసూలు చేయాలని అన్నారు. పన్ను వసూళ్లలో పారదర్శకత, వేగం సమర్థతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పన్నుల లక్ష్య సాధనలో వెనుకంజలో ఉన్న సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, ఆర్ ఓ లు శేహజాది బేగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ

**గీసుకొండ ప్రభాతవార్త.**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎల్కుర్తి( హవేలీ) గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రత్యేక ప్రతిభను కనపరిచారు. "మంద తరుణ్, ముత్యాల సాత్విక "ఇరువురు విద్యార్థులు" ఐఐటి మద్రాస్ యొక్క సెంటర్ ఫర్ అవుట్ రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్" ( కోడ్) నుండి డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అనే 8 వారాలప్రమాణ పత్ర కోర్సును విజయవంతంగా పూర్తి చేసి నారు. వీరిని ఈ కోర్స్ వైపు ఆసక్తిని కలిగించే విధంగా మోటివేట్ చేసి,గైడుగా వ్యవహరించిన ఎస్జీటీ ఉపాధ్యాయులు" పూస కిషోర్." వీరు విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించారు. ఈ కోర్సు ఐఐటీ మద్రాస్ యొక్క స్కూల్ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 2025లో నిర్వహించబడింది. ప్రొఫెసర్: ఆంధ్రు తాంగారాజ్ చైర్మన్, ఐఐటీఎం కోడ్, తరుణ్, సాత్విక యొక్క విజయాన్ని గుర్తించి వారికి ప్రమాణ పత్రాన్ని అందజేశారు. ఈ విద్యార్థుల విజయం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు సరైన అవకాశాలు లభిస్తే ఏదైనా సాధించ గలరనే నమ్మకాన్ని బలపరుస్తుంది. ఐఐటి మద్రాసు వంటి ప్రతిష్టాత్మక సంస్థ నుండిడేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలపై శిక్షణ పొందటం విద్యార్థుల యొక్క భవిష్యత్తు విజయాలకు దారితీస్తుందని పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అనేక విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ విద్యార్థుల విజయం ఇతర యువ విద్యార్థులకు కూడా ప్రేరణనిస్తుందని భావిస్తున్నారు.




## మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

**గీసుకొండ అక్టోబర్ 28 ప్రభాతవార్త.**

రానున్న 24 గంటల్లో" మోంథా తుఫాన్ "పట్ల మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపినమోంథా తుఫానుకారణంగా రాగల 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ భారీ వర్షాలు వరంగల్ జిల్లాలో సైతం కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసిందని ఈ తుఫాను పట్ల మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. వ్యవసాయ పొలాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. తుఫాను సమయంలో పంట కోతలను వాయిదా వేసుకోవాలన్నారు. పాడి పశువులను సురక్షి త ప్రాంతాలకు తరలించి రక్షి ంచుకోవాలన్నారు.



మండల ప్రజలతో పాటు రైతులు వర్షం సమయంలో విద్యుత్ స్తంభాలను తాకకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండుకుండలా నీటితో నుండి మత్తడి పడే అవకాశం ఉందని అలాంటి ప్రదేశాలకు దూరంగా ఉండడం మంచిదని ఆయన మండల ప్రజలకు సూచించారు. తుఫాను సమయంలో ప్రజలకు ప్రభుత్వం ఇచ్చే హెచ్చరికలను తప్పకుండా పాటించి సహకరించాలని ఆయన కోరారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీచేసిన డీటీడీఓ

*జనగామ కల్చరల్, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :*
జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను మంగళవారం డీటీడీఓ ప్రేమకళ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను డీటీడీఓ తనిఖీ చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఎదగడానికి పదవ తరగతి కీలకమని, విద్యార్థులందరూ 10 జీపీఏ సాధించాలని, దానికోసం అహర్నిశలు శ్రమించాలని కోరారు. పేదవారు సమాజంలో గౌరవం పొందాలంటే, విద్య ఒక్కటే మార్గమని, దానికోసం తపనతో ప్రయత్నం చేయాలన్నారు. పేదరికం విద్యతో మాత్రమే నిర్మూలించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం వంటకాలను డీటీడీఓ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న హెల్త్ కార్డు ఇచ్చే కార్యక్రమాన్ని పరిశీలించి చెకప్ చేయించుకున్నారు. విద్యార్థులందరూ అన్నిరకాల పరీక్షలు చేయించుకుని హెల్త్ కార్డును స్వీకరించాలని, చదువుతోపాటు ఆరోగ్యం మీద కూడా దృష్టి పెట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్టాఫ్ సెక్రెటరీ బి.వాసు, జయరాం, హెచ్‌డబ్ల్యూఓ హరిచంద్, రాములు, రాజయ్య, శత్రు, ఉపేందర్, పరమేశ్వర్, సారయ్య, స్వరూప, కవిత, స్వాతి, భిక్కు తదితరులు పాల్గొన్నారు.



## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడపత్రిక ఆవిష్కరించిన కలెక్టర్

*జనగామ టౌన్, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :*
జనగామ జిల్లా జన విజ్ఞాన వేదిక తెలంగాణ ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ - 2025 గోడపత్రికను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా చేతుల మీదుగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జనగామ జిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతోజు ఉమాదేవి మాట్లాడుతూ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ని ఈ సంవత్సరం కూడా పాఠశాలస్థాయి, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ టెస్ట్ లో పాల్గొనటం వల్ల విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలలోని 8,9,10 తరగతులు చదివే విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నాలుగు దశలలో జరుగుతుందని, పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండలస్థాయిలో నవంబర్ 21న, జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 12,13,14 తేదీలలో మూడు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు విజయవంతంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో సహకరించాలని కోరారు. చెకుముకి ప్రశ్నపత్రాలు కావలసిన వారు ఆయా మండలాల చెకుముకి కన్వీనర్లను సంప్రదించాలని పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం 9346402030 / 9989354662 / 9441770993 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు కెవెల్.మల్లారెడ్డి, రసాల బాలరాజు, బండోజు శ్రీనివాస్‌చారి, సానికె సత్తయ్య, గోపు శోభన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## టోకెన్ల పేరుతో ఇసుక అడ్డగోలు రవాణా..!

**- పోచన్నపేటలో ఇసుకట్రాక్టర్ల అడ్డగింత**

**- పగలు టోకెన్లు.. రాత్రిళ్లు అక్రమ రవాణా..!!**

*బచ్చన్నపేట, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :*
బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట రైతులు సాగు చేసుకుంటున్న భూముల కింద ఇసుక రవాణా చేయడంపై గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అడ్డగోలుగా పగలు, రాత్రి అనేతేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక రవాణా చేస్తూ, రైతుల భూముల నుండి ట్రాక్టర్లు విచ్చలవిడిగా రవాణా చేయడమే గాక, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కొంతమంది పక్క ఊర్లకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్నారు. మండలంలోని ఇతర గ్రామాలకు కూడా ఇసుక తరలించొచ్చు అని మండల రెవెన్యూ అధికారులు టోకెన్లు ఇవ్వడం సరికాదని, కొంతమంది టోకెన్ల పేరుతో అక్రమ రవాణా చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని, ఇసుక రావాణకు అధికారులు రైతులకు ఇబ్బంది లేకుండా పంట పొలాలు లేనిచోట పరిశీలించాలని రైతులు ఆగ్రహం వ్యక్తంచేసి ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వంశీ కృష్ణ ఘటన స్థలానికి వచ్చి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పడంతో పాటు టోకెన్‌కు రెండు ట్రిప్పులు మాత్రమే రవాణా చేయాలని, అడ్డగోలుగా తరలిస్తే కఠిన చర్యలుంటాయని అన్నారు. కార్యక్రమంలో రైతులు తుప్పతి బాలరాజు, రెంట సమేష్, తుప్పతి శ్రీనివాస్, బండ ఐలయ్య,నాగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల అభివృద్ధిపై ప్రిన్సిపల్ సెక్రటరీతో ఎమ్మెల్యే సమీక్ష

*చిల్పూర్, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :*
హైదరాబాద్ చేనేత భవన్‌లోని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయంలో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధిపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్ ఐఏఎస్, ఇతర అధికారులతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతి ప్రాచీనమైన, ప్రముఖ్యత కలిగిన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.5కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆలయ ఆవరణలో ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆలయ అర్చకుల నియామకానికి సంబంధించిన ఫైల్ పెండింగ్ లో ఉందని వెంటనే అర్చకుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఆలయ సందర్శనకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అలాగే మరో ప్రాచీన ఆలయం అయిన జీడికల్ రామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సైతం రూ.5కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. వచ్చే నెల 4నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని వెల్లడించారు. నవాబ్‌పేట కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన రూ.1.03 కోట్ల పనుల ప్రతిపాదనల ఫైల్ పరిపాలన అనుమతి కోసం పెండింగ్ లో ఉందని వెంటనే రూ.1.03 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు ఇవ్వాలని కోరారు. ఆలయ ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు కోతులబెడద అధికంగా ఉన్నందున సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు తిరుమలనాథ స్వామి ఆలయానికి సంబంధించిన 1.09 ఎకరాల దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం కాకుండా మున్సిపాలిటీకి లీజుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీకి లీజు ఇవ్వడం ద్వారా ఆలయ భూమిని రక్షించడంతో పాటు ప్రజలకు ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడికల్ రామచంద్రస్వామి ఆలయం, చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం, స్టేషన్ ఘనపూర్ తిరుమలనాథ స్వామి ఆలయం, నవాబ్‌పేట కోదండ రామస్వామి ఆలయం, చిన్నపెండ్యాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, జఫర్‌గడ్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాలకు చెందిన భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. దేవాదాయశాఖ భూములు అన్యాక్రాంతం, ఆక్రమణలకు గురి కాకుండా సర్వేచేసి హద్దులు నాటడంతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, చిల్పూర్ ఆలయ కమిటీ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఇతర దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## భూ సేకరణ ప్రక్రియ త్వరగా పూర్తికావాలి

**- జిల్లా కలెక్టర్ సేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :*
జనగాం - దుద్దెడ మీదుగా వెళ్లే ఎన్‌హెచ్ 163 బి కి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.భూసేకరణ మీద సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ ఆర్ అండ్ బి, ఎన్‌హెచ్ అధికారులు సమన్వయంగా పని చేస్తూ ఎన్‌హెచ్ భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు.సకాలంలో రోడ్ నిర్మాణాలు జరిగేలా, అలాగే సంబంధిత



వారికి నష్ట పరిహారం చెల్లించే విధంగా అధికారులు పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్షలోమ్, ఆర్డీఓ గోపిరామ్, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, ఆర్ అండ్ బి రవీందర్ ఈఈ, డిఈ రాజరం, ఏఈ స్వప్న పాల్గొన్నారు.

## పైపులైన్ లీకేజీ... పట్టించుకోని అధికారులు..!

*బచ్చన్నపేట, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :*
మంచినీటి సరఫరా చేసే పైపు లైన్ లీకేజ్ అవుతున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని బచ్చన్నపేట రెండో వార్డ్‌ప్రజలు ఆరోపిస్తున్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని రెండోవార్డులో ఇంద్రానగర్ వెళ్లే రహదారిపై మంచినీటి సరఫరా చేసే పైప్‌లైన్ లీకేజీ నెలరోజుల నుండి అవుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. గత నెలరోజులుగా పైప్‌లైన్ లీక్ అవుతూ ఉండడం వల్ల బచ్చన్నపేట రహదారులపై మంచినీరు ప్రవహిస్తుందని.. అలా ప్రవహించిన మంచినీరు తిరిగి పైప్ లైన్‌లోకి తిరిగి వెళ్లడం వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. అధికారులకు ఎన్నోసార్లు విన్నపించుకున్న గాని కనీసం చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంచినీటి పైపుల లీకేజీ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.



# విద్యార్థినీల చట్టాలను పకడ్బంధీగా అమలు చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

విద్యార్థినీల హక్కులకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సైఫా గణేష్ అన్నారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వరంగల్ జిల్లా గర్ల్స్ కన్వెంక్షన్ నర్సంపేట పట్టణం లోని భద్రకాళి ఒకేషన్ కళాశాలలో జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసగాని సుమ పాల్గొని మాట్లాడుతూ మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్ని అన్నారు. మహిళల విద్యార్థినీల పైన అత్యాచారాలు మానభంగాలు పెరిగిపోయాయని అదేవిధంగా ప్రతి నిమిషానికి మహిళల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయని వాపోయారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సేఫ్టీ నాప్కిన్స్ అందించాలని ప్రభుత్వాలను కోరారు.



ఈ రాష్ట్ర విద్యార్థినీలకు ఎస్ఎఫ్ఐ అండగా ఉంటూనే ఆడపిల్లలను పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యార్థినిలకు అందజేస్తామన్న స్కూటీల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థిని లకు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. జిల్లా కార్యదర్శి యారా ప్రశాంత్ మాట్లాడుతూబిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యారంగానికి దేశం లో నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని ఉన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాషాయకరణను చేయడం సరి కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశాన్ని రెండు దేశాలుగా విభజిస్తుందని అన్నారు ఒకటి షైనింగ్ ఇండియా మరొకటి సఫరింగ్ ఇండియాగా మారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో పేద ధనిక అనే భావనను తీసుకురావడం సరికాదని అన్నారు. అనంతరం నూతన కన్వీనింగ్ కమిటీ 9 మంది తో ఎన్నుకున్నారు జిల్లా కన్వీనర్ గా అంగీరక అక్షి త కోకన్వీనర్ గా ముష్కి వైష్ణవి, రాళ్ల పల్లి వైష్ణవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ నాయకులు సిద్దు అక్షయ, శ్రావ్య, అంజలి, సంధ్య ,లక్షి ్మ ప్రసన్న, రాజేశ్వరి పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## ఉద్యానవన శాఖ నుంచి రాయితీలు పొందండి

-హెచ్‌వో జ్యోతి

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



డివిజన్‌లోని నర్సంపేట దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో రైతులు ఉద్యానవన శాఖ నుంచి పలు పంటలకు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖాధికారి జ్యోతి తెలిపారు. కూరగాయలు సాగు చేసే రైతులకు ఎకరానికి కూరగాయల నారు, విత్తనాలకు, రూ.9600 రాయితీ ఉందన్నారు. అదేవిధంగా మామిడి, అరటి తోటలల్లో పంట నాణ్యత పెంచడానికి ఫ్రూట్స్ కవర్స్, బంచ్‌కవర్స్ ఒక్కొక్క రైతుకు ఎకరానికి రూ.10వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం కోసం వర్మీకంపోస్టు ఎరువు తయారీకి ఆయిల్‌ఫామ్, ఇతర ఉద్యానవన పంటలు వేసిన రైతులకు ఒక్కో రైతుకు రెండు వర్మీ బెడ్స్ నిర్మాణం కోసం రూ.16వేలు ఇస్తామన్నారు. ఉద్యానయాంత్రీకరణ వార్షిక సంవత్సరం ఉద్యాన పంటలలో యాంత్రీకరణ పథకం ద్వారా బ్రేస్ కట్టర్స్ ఆరు, పవర్ రీడర్లు 3, తైవాన్ పంపులు 30 నర్సంపేట డివిజన్‌కు కేటాయించడం జరిగిందని, ఇందుకు యాభై శాతం రాయితీ ద్వారా పొందవచ్చునని అన్నారు. రాయితీలు పొందాలనుకున్న రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కర్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలతో పాటు పాస్‌ఫోటో అప్లికేషన్ ఫామ్‌ను సంబంధిత ఉద్యానవన శాఖాధికారి అందజేయాలన్నారు.

## జనావాసాల్లో పందులను నిర్మూలించాలి

నల్లబెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త




జనావాసాలతోపాటు కాలనీలలో స్వైర విహారం చేస్తున్న పందుల సమస్యను పరిష్కరించి నిర్మూలించాలని కోరుతూ కాలనీవాసులు తాసిల్దార్ ముప్పుకృష్ణకు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని వాడల వెంబడి పందులు స్వైర విహారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు, గత 15 రోజుల నుండి ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు గృహాల చుట్టూ ఉన్న వర్షపు నీరులో పందులు ఉండడంతో తీవ్రదుర్గంధం ఏర్పడి దుర్వాసనతో పిల్లలకు వృద్ధులకు అనేక రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని వారి పేర్కొన్నారు. ఈ సమస్యపై పలుమార్లు పందుల పెంపకం దారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తులు చేశారు. దీనిపై స్థానిక తహసిల్దార్, నల్లబెల్లి గ్రామ ప్రత్యేక అధికారి ముప్పుకృష్ణకు వినతి పత్రాన్ని అందజేసినట్లు వారు పేర్కొన్నారు. పందుల పెంపకదారులను వెంటనే పిలిపించి అవగాహన కల్పించడంతోపాటు పందుల స్వైర విహారం నుండి గ్రామ ప్రజలను కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పరికి కోర్నెల్. పరికిరత్నం. నాగేల్లి ప్రకాష్. కనకం నవీన్. పొడేటి కిషోర్. నాగెల్లి అనిల్. కోగిల సుభాష్, ఈదునూరు విజయ్. పరికి సూర్యం. తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షున్ని కలిసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుల ఎంపికపై కసరత్తు నేపథ్యంలో చర్చించి రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన అంశాల పట్ల కూడా సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది.



## సంఘం నుంచి విరమించుకున్న సభ్యులను ఆన్‌లైన్ నుండి తొలగించాలి

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

పట్టణంలోని జ్యోతిర్మయి విపిఎస్ సంఘం నుంచి తొలగించిన సభ్యులను ఆన్‌లైన్ నుండి తొలగించాలని ఆసంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు బండి కొమురయ్య, ఆడెపు రమేష్‌లు మంగళవారం జిల్లా కలెక్టర్, మెప్మా పీడీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. జ్యోతిర్మయి వీపీఎస్ సంఘం సభ్యులను బ్యాంకు లింకేజి పూర్తిగా చెల్లించి 8 నెలలు అవుతుందని, సంఘానికి బ్యాంకు లింకేజి తీసుకోవాల్సి ఉండగా ఎంసిపి చేయాలంటే ఆపరేటర్ గొల్ల సతీష్, పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా ఇట్టి విషయమై పలు మార్లు అడిగినా కూడా పట్టించుకోవడం లేదన్నారు. సంఘంలో రాజ్యలక్ష్మి అనే సభ్యురాలు, వేరే గ్రామానికి వెళ్లిపోయిందని ఆమె సంఘం నుండి తొలగి పోయినప్పటికి ఆన్‌లైన్ నుండి తీసివేయుటకు ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. గతంలో ఏడీఎంసీ ఎస్కే వహీదా సంఘం విషయంలో గొడవలు జరిగాయని ఆ సమయంలో మీ సంఘం ఎట్ల నడుస్తుందో చూస్తా, లోన్లు ఎట్ల తీసుకుంటారో అని బెదిరించిందని అన్నారు. ఏడీఎంసీ మాటలు పట్టుకొని సతీష్ మా సంఘానికి సంబంధించిన లావాదేవీలు జరుపడం లేదని ఇప్పటికైనా సంఘం నుంచి వెళ్లిపోయిన వారిని ఆన్‌లైన్ నుండి తొలగించి తమకు బ్యాంకు రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## నేడు డయల్ యువర్ డీఎం

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



నేడు పట్టణంలోని బస్టాండు ప్రాంగణంలో డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం మధ్యాహ్నం 12గంటల నుండి 01 గంటల వరకు ఉంటుందని కావున నర్సంపేట డిపో పరిధిలో గల ప్రయాణికులందరూ ఈ అవకాశం ఉపయోగించుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్షి ్మ తెలిపారు. ఇందుకు 9959226052, 7382926166 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

## ఘనంగా సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆలయ మందిరంలో శ్రీ సత్య బాబా శతజయంతి 100 సంవత్సరాల జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్య సాయి బాబా నామంతో 100 పాటలతో భజనలు చేయగా సత్య సాయి బాబా చిత్రపటాలను పుష్పాలతో అలంకరణ చేసి పూజలు చేశారు. స్వామిచిత్రపటానికి నైవేద్యం సమర్పిస్తూ భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో దాతలుగా డాక్టర్ నందకిషోర్ అంద్రు రాజేంద్రప్రసాద్ వనజ రెడ్డిలు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఎంపిడివోకు సన్మానం

చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



చెన్నారావుపేట ఎంపిడివో వెంకటసాయిశివానంద్‌ను ఎన్‌హెచ్‌ఆర్‌సి కమిటీ నాయకులు మంగళవారం సన్మానించారు. నూతన ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో విషయం తెలుసుకున్న సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కార్యాలయానికి చేరుకొని మర్యాదపూర్వకంగా ఎంపిడివోను కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామాల్లోని పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల అంశాలను వారు ఎంపిడివో దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంద నరేష్, అధికార ప్రతినిధి భూక్య రాజు, శివ, భాస్కర్, చందర్, కొర్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వైరస్ సోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



గాలికుంటు వైరస్ సోకడం వలన పశువులలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి సామర్థం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ వ్యాధి సంభవించడం వల్ల రైతులు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుంది. నాలుగు నెలలు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు అనగా ఆరు నెలలకు ఒకసారి కచ్చితంగా గాలికుంటు టీకాలు వేయించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ సహాయ సంచాలకులు డాక్టర్ రజిని, పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకులు డాక్టర్ నాగమణి, నెక్కొండ వెటర్నరీ డాక్టర్ మమత పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# సింగరేణి సంస్థను అడిగే అర్హత బార్ అసోసియేషన్ లేదు

భూపాలపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



సింగరేణి సంస్థలకు సంబంధించిన భవనాలను అడిగే అర్హత బార్ అసోసియేషన్ కు లేదని బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు. సింగరేణి కార్మికులు ప్రకృతికి భిన్నంగా విధులు నిర్వహిస్తూ రక్తాన్ని చెమటగా మార్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సింగరేణి సంస్థ అనేక రూపాల్లో ట్యాక్స్ లు చెల్లిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ, కార్మికులు ప్రభుత్వాలకు ట్యాక్స్ లు చెల్లిస్తున్న సంఘతి అందరికి తెల్సిందే అన్నారు. సింగరేణి కార్మికులు యాజమాన్యంతో అనేక పోరాటాలతో నిర్మించుకున్న కార్మికుల సంక్షేమ వనరులను. ప్రభుత్వ అదికార అండతో కార్మికుల, అధికారులు వాడుకోవలసిన క్వార్టర్స్ ను ప్రభుత్వ అధికారులు అనుబవిస్తూ ఇంకా దాహం తీరనట్లు, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ వాళ్ళు సింగరేణి సంస్థ అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ సింగరేణి జనరల్ మేనేజర్ పై అనుచిత వాఖ్యలతో నిరసన చేయడం విడ్డురంగా ఉంది,సింగరేణి సంస్థ మరియు అధికారులపై బార్ అసోసియేషన్ భుపాలపల్లిలో దౌర్జన్యంపై కార్మికులు అధికారులు ట్రేడ్ యూనియన్స్ అందరికి మీపై ఉన్న గౌరవాన్ని సానుభూతిని కోల్పోయే విధంగా చేస్తున్నారని అన్నారు. భూపాలపల్లి జిల్లా కోర్టులు వాటి అవసరాలు, సౌకర్యాలు ప్రభుత్వంతో మీ సదుపాయాలు తీర్చుకోవాలంటే, ప్రభుత్వాలపై కొట్లాడి సాధించుకోవాలనీ, సింగరేణి సంస్థ పబ్లిక్ సెక్టార్ సంస్థ స్వయం ప్రాతిపత్తి సంస్థ కార్మికుల సౌకర్యాల కోసం నిర్మితమైన ఫంక్షన్ హాల్స్ ,క్వార్టర్స్ ను మీ బెదిరింపులతో లాక్కోవాలని చూడటం సిగ్గుచేటనీ, న్యాయ మేధావులైన తమరు ఏది న్యాయమో... మీరే న్యాయం ఆలోచించుకోవాలని కోరారు. సింగరేణి యాజమాన్యం అధికారులు, కార్మికుల సౌకర్యం కోసం కట్టిన క్వార్టర్స్ ను నేడు ప్రభుత్వ ఉద్యోగులు వినియోగిస్తున్నారు, వాటిని వెంటనే తిరిగి తీసుకొని కార్మికులకు అలాట్ చేయాలనీ డిమాండ్ చేస్తు భూపాలపల్లి ఏరియా ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర కు అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పునీత్ రావు పిట్ సెక్రెటరీ ఫంక్షన్ హాల్ ను ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కార్మికుల సౌకర్యార్థం కోసం అంకితం చేయాలని కోరడం జరిగింది.

## కోటగుళ్ళ లో జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యుల పూజలు

భూపాలపల్లి (గణపురం), అక్టోబర్ 28, ప్రభాతవార్త



ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తల్లి,దండ్రులు కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టతను వారికి వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎస్పీ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## సింగరేణి కమ్యూనిటీ హాల్ కార్మికుల అవసరాల కోసం వాడాలి

భూపాలపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త




సింగరేణి ఆస్తులను ఇతరులకు ఇస్తే ఊరుకునేది లేదని, ఆస్తులను ఇతరుల అవసరాలకు కాకుండా సింగరేణి కార్మికుల అవసరాల కోసం వినియోగించాలని సెక్రటరీ మోట పలుకుల రమేష్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో బస్టాండ్ వద్ద ఉన్న సింగరేణి కమ్యూనిటీ హాల్ ను గతంలో ఎస్పి కార్యాలయాల అవసరాల రీత్యా ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం దాన్ని పోలీస్ వాళ్ల నుండి సింగరేణి తీసుకోవడం జరిగిందని దాన్ని మళ్ళీ కోర్టు అవసరాల కోసం ఇవ్వడం కోసం సరైనది కాదన్నారు. సింగరేణి కమ్యూనిటీ హాల్ కార్మికుల అవసరాల కోసం వినియోగించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. లేదంటే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సింగరేణి ఆస్తులను ఇతరుల అవసరాలకు ఇస్తే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రమేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా, రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



పేరుకుపోయిన ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ఇన్‌చార్జి జి. చిన్నారెడ్డికి వినతి పత్రం అందించారు. ప్రధానంగా వేతనాలు పెంచాలని, సర్క్యులర్ నెం.4779ను రద్దు చేయాలని కోరుతూ కమీషనర్ గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు భూపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నారాయణగౌడ్‌లతో పాటు మహబూబ్‌నగర్ జిల్లా నుండి సత్యం, వెంకటేష్, వెంకట్‌నాయక్, చారి, అంజన్న, తిరుమలగిరి వెంకటయ్య, నారాయణపేట జిల్లా నుండి భీంశేన్, ఖమ్మం జిల్లా నుండి రమేష్, వరంగల్ జిల్లా నుండి నాగరాజు, ఇబ్రహీంపట్నం బాలరాజులు, కొల్హాపూర్ కురుమూర్తిలు పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మి కి స్వర రత్న పురస్కారం

భూపాలపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సింగరేణి ఉద్యోగి సంపల్లి రాజ్యలక్ష్మి మ కి స్వర రత్న పురస్కారం లభించింది. ఆంధ్ర ప్రదేశ్ లోని తాడేపల్లిగూడెం ఆశ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణిలో ఉద్యోగ పని చేస్తూ వాఖ్యతగా గాయకురాలిగా అనేక పురస్కారాలు అవార్డులు బహుమతులు పొందిన సంపల్లి రాజ్యలక్ష్మి మని స్వర రత్న పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఇటీవల ఆమెకు అతి పురస్కారం ను ఆశ ఆర్ట్స్ గౌరవాధ్యక్షులు భానుమూర్తి, అధ్యక్షులు ఎమ్మార్ ప్రసాద్, కన్వీనర్ కార్తీక్ తదితరులు అందజేశారు. భూపాలపల్లి ప్రాంతానికి చెందిన రాజ్యలక్ష్మి మ కి అత్యుత్తమ పురస్కారం లభించడం పట్ల కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కార్మిక సంఘాలకు చెందిన నాయకులు పలువురు అభినందించారు.

## డిపోను తనిఖీ చేసిన ఈ డి

భూపాలపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

భూపాలపల్లి డిపోకు కరీంనగర్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ తనిఖీ నిమిత్తం విచ్చేశారు. తనిఖీ సమయంలో డిపోలోని అన్ని విభాగాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి, విలువైన సూచనలు మరియు ఆదేశాలు అందించారు. కొత్తగా ప్రవేశపెట్టిన 6300 లక్ష్యం గురించి వివరిస్తూ, 6 కేఎంపిఎల్ సాధన, 3 లక్షల టైర్ మైలేజ్, సున్నా బ్రేక్‌డౌన్‌లు, సున్నా యాక్సిడెంట్లు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.అదనంగా మెకానిక్స్, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించి, డిపో స్థాయిలో సమర్థవంతమైన అమలుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యం, యోగ సాధన ప్రాముఖ్యత గురించి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రస్తావించారు. సిబ్బంది ఆరోగ్యంగా, ఒత్తిడి రహితంగా పనిచేయడానికి యోగ సాధనను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. డిపో మేనేజర్ ఇందు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## రైతులు తమ పంటలను నమోదు చేసుకోవాలి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



రైతులు తమ పంటలను సంబందిత ఏఈవోల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల తెలిపారు. మంగళవారం స్థానిక రైతువేదికలో ఏడిఏ శ్రీనివాస్‌తో కలసి రైతునేస్తం వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పత్తి వేసిన రైతులు సిసిఐలో విక్రయించాలంటే 8నుండి 12శాతం తేమ ఉండే విధంగా చూడాలన్నారు. పత్తి వేసిన రైతులు ఏఈవోల వద్ద రిజిస్టర్ చేసుకోవాలని, పత్తి విక్రయానికి కాటన్ కపాస్ యాప్‌లో స్లాట్ బుక్ చేసిన తర్వాత సిసిఐకి వెళ్లాలని తెలిపారు. పత్తి అమ్మకం విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే కాల్ సెంటర్ 18005995779కి ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. రైతులు మెంథో తుఫాన్ కారణంగా రైతులు వరి కోతలు వారం రోజుల పాటు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మరియన్న, ఏవో తిరుపతిరెడ్డి, ఏఈవోలు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్‌ర్యాలీ

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్28,ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మహబూబాబాద్ పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి, రూరల్ సిఐ సర్వయ్యలు విద్యార్థులతో కలసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు సైక్లింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా ఉండడంతో పాటు రోజంతా ఉత్సాహంగా తమ విధుల్లో రాణించవచ్చని సూచించారు. ఈ ర్యాలీలో ఎస్సై దీపిక, ఇతర ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో ముళ్లచెట్లు, పిచ్చిమొక్కల తొలగింపు

గార్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



గార్ల మండల పరిధిలోని చిన్నకిష్టాపురం గ్రామపంచాయతీ నుండి నారాయణపురం, బయ్యారం, ఇల్లందు, మహబూబాబాద్ పట్టణ ప్రాంతాలకు వెళ్లే రహదారి ఇరుప్రక్కల ఏపుగా ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో ప్రయాణికుల ఇబ్బందులను గమనించిన చిన్నకిష్టాపురం గ్రామానికి చెందిన గుగులోతు భద్రు తన సొంత ఖర్చులతో మంగళవారం డోజర్ సహాయంతో ముళ్లపొదలను, పిచ్చిమొక్కలను తొలగింపజేశారు. భద్రు చేసిన మంచిపనితో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాహనదారులు, పలువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బోడ రమేష్, కిరణ్, శంకర్, అనిల్, శేషగిరి, చిన్న, రాందాస్, బాబు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలు, జీవోల పేరుతో కాలయాపన తగదు

గార్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త:




గార్ల-రాంపురం పాకాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి సర్వేలు, జీవోల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయడం తగదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, గార్ల మండల మాజీ వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ హితవు పలికారు. మంగళవారం మండలకేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరితగతిన నిధులు విడుదల చేసి పాకాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేకసార్లు సర్వేల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వంలో జీవోలు ఇచ్చి శంకుస్థాపనలు చేసి నిర్మాణం చేయకపోవడం బాధాకరం అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే తరహాలో పనిచేస్తే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేఖత వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని నిధులు విడుదల చేసి త్వరితగతిన పనులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో జంపాల వెంకన్న, భీముడు, వెంకటేష్, మాగం తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెద్దినేని

బయ్యారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతినిత్యం ప్రజా సేవలో నిమగ్నమై తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలని అందుకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పెద్దినేని వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు.



# పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సైకిల్‌ర్యాలీ

బయ్యారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం పోలీస్‌ల ఆధ్వర్యంలో మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీలో సీఐ రవికుమార్, ఎస్సైలు తిరుపతి, మైబూబిలు పాల్గొని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి గాంధీ సెంటర్ మీదుగా మెయిన్ రోడ్డులోని అంబేద్కర్ సెంటర్ నుండి తిరిగి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రతిరోజు సైక్లింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా ఉండడంతో పాటు రోజంతా ఉత్సాహంగా తమ విధుల్లో రాణించవచ్చని అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో హెడ్‌కానిస్టేబుల్‌క్స పాపారావు, స్వరన్, కానిస్టేబుల్స్ మగ్బుల్ పాషా, సుబ్రహ్మణ్యం, కోటేశ్వరరావు, హరిదాస్, మహేష్, కనక, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దాశరథి గ్రంథాలయాన్ని ఎంపిడివో పరిశీలన

చిన్నగూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండల నూతన ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన సుజాత మంగళవారం మండలకేంద్రంలోని దాశరథి గ్రంథాలయాన్ని పరిశీలించారు. గ్రంథాలయంలో పిచ్చి మొక్కలతో నిండి ఉన్న చెత్తచెదారాన్ని గ్రామపంచాయతీ సిబ్బందితో కలసి శుభ్రపరిచి గ్రంథాలయం తెరిపించి పూర్వ వైభవం కోసం ఎంపిడివో ప్రయత్రాలు మొదలు పెట్టడంతో గ్రంథాలయ పూర్వ వైభవంపై మండల ప్రజలకు ఆశలు చిగురించాయి.

# త్వరలోనే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

గార్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



గార్ల, రాంపురం సమీపంలోని చెక్ డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నుండి మంజూరైన 20కోట్ల నిధులతో త్వరలోనే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పాకాల చెక్‌డ్యాంతో పాటు, జీవంజిపల్లి అండర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న ప్రాంతాలను ఆర్ అండ్ బి అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాంపురం, మద్దివంచ పంచాయతీ పరిధిలోని ప్రజల రహదారి కష్టాలు తీర్చేందుకు త్వరలోనే రాష్ట్ర మంత్రులు, ఎంపిలతో కలసి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు శారధ, ఎంపిడివో మంగమ్మ, స్పెషల్ అధికారి హరిప్రసాద్, సొసైటి చైర్మన్ దుర్గాప్రసాద్, మండలపార్టీ అధ్యక్షుడు రామారావు, మాజీ ఎంపిపి వెంకట్‌లాల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, రవి, హతిరాం, రమేష్, యాకుబ్‌పాషా, శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన

బయ్యారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో బయ్యారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత గ్రామంలో మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేదింపులు, డయల్100 తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, గంజాయి, ఆన్‌లైన్ గేమింగ్, సీసీకెమెరాల ప్రాధాన్యత, మహిళలు-చిన్నారుల రక్షణ సంబందిత చట్టాలపై అవగాహన కల్పించారు. మండలంలో ఎలంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇచ్చి సమీప పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలన్నారు. కళాజాత ఇంచార్జ్ తిరుపతి, మచ్చ పృథ్వీరాజ్, హెడ్‌కానిస్టేబుల్ స్వరన్ కుమార్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అవగాహన సదస్సు

గార్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలుపై కేంద్రాల నిర్వహకులకు స్థానిక రైతువేధికలో తహాశీల్దారు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ సన్నాలకు క్వింటాల్‌కు రూ.2389/-, బోనస్ రూ.500, దొడ్డురకం ధాన్యం రూ.2369/- గా ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందన్నారు. రైతులు మద్య దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేలా అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ సదస్సులో ఏవో రామారావు, ఏఎస్సై కృష్ణమూర్తి, ఎఈవో రాజ్యలక్ష్మి, సిఈవో వెంకటేశ్వర్లు, సిబ్బంది భీముడు, శేఖర్, రాజేష్, గ్రామపాలన అధికారులు, 15సెంటర్ల ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

# గార్ల ఎస్సైగా సాయికుమార్

గార్ల, అక్టోబర్ 28 ప్రభాతవార్త:



గార్ల మండల నూతన ఎస్సైగా సాయికుమార్ స్థానిక రక్షణభట నిలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన రియాజ్ బదిలీపై వెళ్లారు. ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు.

## విద్యా సంస్థల బందును విజయవంతం చేయాలి

**కేసముద్రం, అక్టోబర్ 28, ప్రభాతవా**

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనే డిమాండ్ తో ఈనెల 30న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు, జిల్లా ఉపాధ్యక్షులు బాణ సింహాద్రి కోరారు. కేసముద్రంలో మంగళవారం నిర్వహించిన




ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారన్నారు. మూడు సంవత్సరాల నుండి రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికేట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదన్నారు. నెల రోజుల క్రితం రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్ర బందుకు పిలుపునిస్తే ప్రభుత్వం వారితో చర్చలు జరిపి 1200 కోట్లను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. బంద్ లో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు విష్ణు,మహేష్,వినయ్,ప్రకాశ్ పాల్గొన్నారు.

## 30న విద్యాసంస్థల బంద్‌కు సహకరించండి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త :**

ఈనెల30న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం రోజున ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని ఇంగ్లీష్ డిపార్ట్మెంట్లో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య ప్రతాప్‌రెడ్డికి, రిజిస్టర్ ఆచార్య వి రామచంద్రంలకు బంద్‌కు సహకరించాలని వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ కళాశాలలు, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలను, యూనివర్సిటీలను బంద్‌కు సహకరించాలని కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు సంవత్సరల నుండి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్‌ను,ఫీజు రియంబర్స్ మెంట్‌ను విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకుందాం అంటే విద్యాసంస్థల యజమాన్యాలు ప్రభుత్వం చెల్లించవలసిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేస్తేనే ఇస్తామంటున్నారు. దీనివలన విద్యార్థులు ఈ తెలంగాణ రాష్ట్రంలో చదువును కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని నిరసిస్తూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్‌ను ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరి సాయికుమార్, బిరెడ్డి జశ్వంత్, పవన్ కుమార్, రాజేష్, సూరజ్, రాహుల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్లపై మూగజీవాలు..

**నిత్యం ప్రమాదాలు**

**రోడ్డుపైనే సంచరిస్తున్న ఆవులు**

**ప్రమాదాల బారిన వాహనదారులు,**

**ప్రజలు ప్రధాన రహదారిపై నిత్యం తిరుగుతున్న పశువులు**

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల పట్టణంలోని ప్రధాన రహదా రులపై పశువులు తిష్ట వేయడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. వీటి వల్ల తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నామని ఆందో ళన చెందుతున్నారు. పశువుల సంచారం కారణంగా ట్రాఫిక్ కష్టాలు ఎదుర వుతున్నాయి. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీస్ సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికులు మరిన్ని ఇబ్బందులు పడుతు న్నారు. పశువుల వల్ల



వాహనదారులు ఇబ్బందులు పడితే యజమానులపై చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నప్పటికీ ఇప్పటివరకూ ఎవరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదుపశువుల సంచారంపై స్థానికులు అనేక సార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. బస్టాండ్ చౌరస్తా, పాత ఎటిఎం సెంటర్,జయా దియేటర్ రోడ్డు, హుజురాబాద్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఆవులు ప్రధాన రహదారిపై తిరగడం. పరిగెత్తడం, పడుకోవడం వంటి పనులు చేయడం వల్ల ఎపుడు ఏ ప్రమాదం ముంచుకొస్తోందోనని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆవులు దాడి కారణంగా అనేకమంది వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు గాయపడిన సంగతులు కోకొల్లలు. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై బాధితులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి కూడా ఎటువంటి ప్రయోజనం కనిపించలేదంటూ పట్టణ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఆవుల సంచారం కారణంగా పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితంలేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్లపై పశువుల సంచారాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ కరప్షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనిల్ కాందారి నియామ

**కంఠాసన్ పర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త.**

మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన దిశగా విశేష కృషి చేస్తున్న బిజీ హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ కరప్షన్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనిల్ కాందారి నియమితులయ్యారు. ఈ నియామకాన్ని సంస్థ ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ బయ్యపునేని వెంకటేశ్వర్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన !! సమాజ సేవా రంగంలో అనిల్ కాందారి కృషి ప్రశంసనీయం. పేదల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, అవినీతి నిరోధం వంటి అంశాల్లో ఆయన చూపిన చొరవ ఆదర్శనీయం. ప్రభుత్వ విధానాల్లో పారదర్శకత, ప్రజలకు న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆయన రాష్ట్రవ్యాప్తంగా సమర్థంగా నాయకత్వం వహిస్తారని మా విశ్వాసం అని తెలిపారు. అదేవిధంగా, అనిల్ కాందారి నియామకంతో సంస్థ కార్యకలాపాలు రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు. అవినీతి వ్యతిరేక పోరాటానికి యువతను, సామాజిక సేవకులను కలుపుకుంటూ కొత్త ఆలోచనలతో సంస్థ ముందుకు సాగనుందని వివరించారు.ఈ సందర్భంగా అనిల్ కాందారి మాట్లాడుతూ !! మానవ హక్కుల పరిరక్షణ కేవలం ఒక ఉద్యమం కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. ప్రజలతో నేరుగా కలసి వారి సమస్యలు వినిపించి, న్యాయం సాధించే దిశగా



కృషి చేస్తాను. అవినీతి నిర్మూలన, బాధితులకు న్యాయం చేకూర్చే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపడతాను అని తెలిపారు. అనిల్ కాందారి సమాజంలోని నిరుపేదలు, కార్మికులు, మహిళలు, పిల్లలు, వృద్ధుల హక్కుల రక్షణలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.




## ఇండ్లను పంచాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం....

**తొర్రూరు అక్టోబర్ 28 ప్రభాతవా**

డివిజన్ కేంద్రంలోని స్థానిక దుబ్బ తండా వద్ద నిర్మించిన280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలని మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలతో కలిసి డబుల్ బెడ్ రూమ్ లో వద్దనుండి స్థానిక అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియజేశారు, అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మహ్మద్ యాకుబ్ బొల్లం అశోక్ లు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి



అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గత ప్రభుత్వంలో నిర్మాణం పూర్తయి నటువంటి 280 ఇళ్లను గత ప్రభుత్వం పంచకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు ఆయన కూడా పంచడానికి సిద్ధంగా లేకపోవడం దుర్మార్గమని అన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తయి నాలుగు సంవత్సరాలు దాటి, అవి శిథిలావస్థకు చేరుతున్నప్పటికీ ఇండ్లను పంపిణీ చేయడం లేదని విమర్శించారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి పలు దఫాలుగా మండలాధి కారులను, జిల్లా కలెక్టర్ ను, ఎమ్మెల్యే ను కలిసిన లాభం లేకపోవడం వల్ల పేదలందరినీ కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు ఇప్పటికైనా అధికారులు, వెంటనే ప్రభుత్వం స్పందించి ఇండ్లు పంపిణీ చేయకుంటే ల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు గనుక దర్గయ్య మార్క సాంబయ్య కొమనబోయిన యాకయ్య , జమ్ముల శ్రీను, అమీర్, శోభ, వరలక్ష్మి, అమీనా, సెమినా, భవాని ,రాధా, గద్దల మంజుల, రేణుక, శ్రీలత, బాధ నాగమణి, వసంత, స్వరూప, ఎడ్ల ధర్మయ్య కృష్ణ అఖిల్, రెడ్డెబోయిన నరేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాతలకు తీరని కష్టాలు

**ఇనుగుర్తి అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండలంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి పలు గ్రామాల్లో ఉన్న వరి పంట నేలవాలింది ఇప్పటికే పొట్టదశలో ఉన్న వరి పంట వర్షానికి నేలవాలడంతో రైతులు దిగులు చెందుతున్నారు మండలంలోని పరిధిలోని చిన్ననాగారం గ్రామంలో పలువురి రైతుల వరి పంటలు నేలమట్టమయ్యాయి ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు



## పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

*గంగారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగారం మండల యువతకు ఈనెల 29న వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఎస్సై రవికుమార్ తెలిపారు. స్థానిక జెజ్జరి వారి గుంపుప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యువకులు తమ గ్రామాల తరఫున టీం ల పేర్లను నమోదు చేసుకోవాలని, బుధవారం ఉదయం 9 గంటల వరకు నమోదైన టీంలను డ్రా తీసిగేమ్స్ ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. ఫైనల్లో గెలుపొందిన టీమ్ కు తగిన ప్రోత్సాహక బహుమతి ఇవ్వడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.




## 3న ఎన్డీ అమరవీరుల సంస్మరణ సభ

*గూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

గూడూరు న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద నవంబర్ 3న నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల నాయకులు కోరారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో వచ్చే నెల 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా 3న గూడూరులోని పార్టీ కార్యాలయం వద్ద రాసూరి యాకన్న, విక్రం, చిన్నం కోటిల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దెత్తున తరలివచ్చి సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కొటెం అచ్చన్న, కొటెం వజ్జన్న, అడ్డూరి వెంకన్న, తిరుపతక్క, టేకుమట్ల సమ్మయ్య, కొటెం సమ్మయ్య పాల్గొన్నారు.

## వరి కోతలు వాయిదా వేసుకోవాలి

*గూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

మెంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో మండలంలో వరి కోతలను రైతులు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ కోరారు. వర్షాల ధృష్ట్యా రైతులు, హార్వెస్టర్ల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే కోతకు సిద్దంగా ఉన్నా వరి కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం ద్వారా ధాన్యం నాణ్యతను కాపాడుకోవచ్చన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత మాత్రమే వరి పంటలు కోసుకోవాలని ఎఓ సూచించారు. ఇదిలా ఉండగా వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీపై అందించనున్న వ్యవసాయ పనిముట్ల కొరకు ఈనెల 30 లోపు రైతులు ధరఖాస్తులు చేసుకోవాలని, పూర్తి వివరాలకు సంబంధిత క్లస్టర్ ఎఇఓలను సంప్రదించాలని కోరారు.

## మహిళలకు రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన ఎంతో అవసరం

### వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాం

*అక్టోబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మంగళవారం రెనోవా బన్ను క్యాన్సర్ హాస్పిటల్స్ వారు నిర్వహించిన "వాకథాన్" లో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులకు పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి..నిర్మలా గితాంబ మాట్లాడుతూ "క్యాన్సర్ మహమ్మారిని ముందే గ్రహించగలిగితే, దాని నివారణ సులభతరం అవుతుందని, తద్వారా ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చని తెలిపారు. సరైన అవగాహన లేక మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారని, భయం కన్నా ప్రాణం విలువైనదని తెలిపారు. క్యాన్సర్ చికిత్సలకు నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య సదుపాయాలతో క్యాన్సర్ ను మొదటి దశలోనే ఆపడం సులభతరమని పేర్కొన్నారు. క్యాన్సర్ మహమ్మారి నుండి కోలుకున్న వారిని ఉదాహరణగా తీసుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు. క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండి, సరైన నియమ నిబంధనలు పాటిస్తే క్యాన్సర్ ను ఎదుర్కొనవచ్చును అని తెలిపారు. రెగ్యులర్గా పరీక్షలు చేయించుకోవడం మనకి, మన కుటుంబానికి మనం ఇచ్చే గొప్ప బహుమతిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస.సుధీర్, రెనోవ బన్ను క్యాన్సర్ హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శివకుమార్, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ తరుణ్ రెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ములుగు రోడ్డు నుండి హనుమకొండ చౌరస్తా వరకు ర్యాలీగా వాకతాన్ నిర్వహించడం జరిగింది.








## ఎంపిడిఓ ను కలిసిన తుడుదెబ్బ నాయకులు

*గంగారం, అక్టోబర్28, ప్రభాతవార్త*

గంగారం ఎంపీడీవో గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డి. వైష్ణవిని సోమవారం తుడుండెబ్బ జిల్లా అధ్యక్షుడు సువర్ణపక



వెంకటరత్నం, మండల అధ్యక్షుడు పెనుక వెంక్కన్నలు కమిటీ సభ్యులతో పాటు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుఈసం నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఈసం శ్యామ్ రావు, ఏ ఎస్ పి మండల అధ్యక్షులుదనసరి రమేష్, మండల ఉపాధ్యక్షులు జోగా రాహుల్, పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

*కేసముద్రం 28 అక్టోబర్ ప్రభాతవా*

హ్తమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ ( ఇఫ్టూ అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ డిమాండ్ చేశారు. కేసముద్రం మార్కెట్ యార్డులో మంగళవారం ఏర్పాటుచేసిన హమాలీ యూనియన్ బ్రాంచ్ కమిటీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, హమాలీల పట్ల ప్రభుత్వాలు సవతితల్లి ప్రేమను కనబరుస్తున్నాయని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు దుర్భరమైన జీవనం గడుపుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని, నెలకు 6వేల పెన్షన్ ఇవ్వాలని,పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా మిట్ట గడుపుల వెంకన్న, అధ్యక్షులుగా బండి రాజు, ఉపాధ్యక్షులు గుగులోతు లాలు, ప్రధాన కార్యదర్శి బండారి వేంకన్న, సహాయ కార్యదర్శి మేకల రాజు, కోశాధికారి అంగోతు నరేష్,కార్యావర్గ సభ్యులు భూక్యా బిచ్చ,నునవత్ బాలు,ఎన్నికల బ్రహ్మం,తూల్ల యాకయ్యలను ఎన్నుకున్నారు. పాల్గొన్నారు. కార్యక్రమంలో కాసు సూరయ్య సీట్ల సంజీవ, సురేష్, శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న, ఉప్పలయ్యా, కూమారస్వామి,కొడి పర్వతాలు,పిర్నాకి శ్రీనివాస్, పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఆరూరి

*హసన్ పర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త.*

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోనీ రాజీవ్ నగర్ ప్రాంతంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలిపే లక్ష ్యంగా ప్రతి ఓటర్ కి భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ కో అపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , కాజీపేట దర్గా పిఎసిఎస్ ఛైర్మన్ ఉకంటి వనం రెడ్డి , మల్లారెడ్డిపల్లి పిఎసిఎస్ ఛైర్మన్ జక్కు రమేష్ గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు



## గూడూరులో పోలీసు సంస్మరణోత్సవం సైకిల్ ర్యాలీ-కొవ్వొత్తుల ర్యాలీలు

*గూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

పోలీసు సంస్మరణోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో గూడూరులో కార్యక్రమాలు నిర్వహించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకుంటూ వారి ఆత్మశాంతి కొరకు మంగళవారం ఉదయం స్థానిక విద్యార్థులతో కలిసి పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో పాటు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డితో పాటు వారి సిబ్బంది సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అదేరోజు రాత్రి స్థానిక అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి మహాత్మాగాంధీ విగ్రహం వరకు పోలీసు అమరులకు జోహార్లంటూ నినదిస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎఎస్ఐ వెంకట్రాం, వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎండి కాసిం, వాంకుడోతు కొమ్మాలు, అధ్యక్ష, కార్యదర్శులు ముయ్యబోయిన వెంకన్న, ముక్తవరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు, ఈక లక్ష్మయ్య, కార్యదర్శులు వాంకుడోతు గోపినాథ్, నూనావత్ వీరన్న, కోషాధికారి బత్తుల శ్రీనివాస్, సంగెపు స్వామి, కన్న వెంకటేశ్వర్లు, ఐలబోయిన వీరయ్య, బట్టు సారయ్య, సిహెచ్ దేవేందర్‌రావు, జి మల్లేష్‌తో పాటు పలువురు వాకర్స్ పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పశువులకు శాశ్వతంగా గాలికుంట**

**వ్యాధిని నివారిస్తాం**

**పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



**రేగొండ అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, క్రీడల శాఖ, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాలి కుంట వ్యాధి టీకాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. పశువులకు గాలికుంట వ్యాధి టీకాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడు కోట్ల 24 లక్షల పశువులకు 54 లక్షల టీకాలు ఇప్పటికే వేసామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వము అని అన్నారు. పాడి పశువులకు టీకాలు వేస్తున్నాం అని, పశుసంపదపై ఆధారపడి ఎంతోమంది జీవిస్తున్నారని అన్నారు. పశుసంపదను కాపాడుతూ జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమని అన్నారు. త్వరలోనే ఆ రాష్ట్రంలో గాలి కుంట వ్యాధిని శాశ్వతంగా రూపుమాపుతామని తెలిపారు. గత ప్రభుత్వాలలో మత్స్య శాఖను ముదిరాజులకు కేటాయించలేదని మొట్టమొదటిసారిగా ఆ శాఖను తనకు కేటాయించినట్లు తెలిపారు. మత్స్య శాఖకు 123 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. వాటిలో 94 కోట్లతో చేప పిల్లలు, 28 పొట్లతో రొయ్యల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 26వేల చెరువుల్లో నూరు శాతం సబ్సిడీతో చేపల పెంపకం చేపడుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం వరివేస్తే పూరి అంటే ఈ ప్రభుత్వం సన్నబడ్లకు 500 బోనసిస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకుండా అభివృద్ధి సంక్షేమంలో వెనుక అడుగు వేయకుండా పయనిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేయని రుణమాఫీని ఈ ప్రభుత్వం చేసిందని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 417 కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ జరిగిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పోరిన విధంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో క్రీడా ప్రాంగణం, రెండు మండలాలకు రెండు పశు వైద్యశాలలను తక్షణమే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎలా అయితే కష్టపడి గెలిపించారో రాబోవు రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ సాయి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాశ్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, నాయకులు మేడం ఉమేష్ గౌడ్, పున్నం రవి, పట్టెం శంకర్, మైస బిక్షపతి, ముడతనపల్లి శంకర్, బ్రహ్మం, ఏనుగు రవీందర్, మేకల బిక్షపతి, కోలేపాక సాంబయ్య, వావిలాల రమేష్, బొజ్జం రవి, బానోతు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## భాషాపరమైన నైపుణ్యాలు పెంపొందించే దిశగా ఉండాలి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త :**

నూతన పాఠ్యక్రమం విద్యార్థుల ఆలోచన, సృజన, బాష పరమైన నైపుణ్యాలు పెంచేదిశగా ఉండాలని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆంగ్ల విభాగ అధిపతి డాక్టర్ ఆర్.మేఘనారావు అద్యక్షతన ఇంగ్లీష్ విభాగ సెమినార్‌హాల్‌లో ఏర్పాటు చేసినడిపార్ట్ మెంటల్ కాన్ఫరెన్స్‌లో" వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆంగ్ల విభాగం సెమినార్ హాల్‌లో అండర్ గ్రాడ్యువెట్ విద్యార్థుల కోసం రూపొందించిన కొత్త పాఠ్యపుస్తకాన్ని ఆవిష్కరించారు. కృత్రిమా మేధాయుగంలో సాఫ్ట్ స్కిల్ల్స్ పాత్రను మరువకూడదు అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ ప్రాక్టీసు ద్వార మాత్రమే ఆంగ్ల బాష పై భయం వెళ్లుతుందన్నారు. పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్‌లాల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటి యుగం లో జీవ, జీవన నైపుణ్యాల కే ప్రధాన భూమిక అన్నారు. పాలకమండలి సభ్యులు డాక్టర్ సుకుమారి ఆచార్య ఎం.నవీన్ మాట్లాడారు. పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలు నిర్మల డాక్టర్ బి.దీపా జ్యోతి మాట్లాడారు.

## విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని.. అందుకోసం నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం ఉన్నతమైన చదువుతోపాటు మెరుగైన పౌష్టికాహారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జనగామ జిల్లా లింగాలఘణపూర్‌లోని కేజీవీబీ విద్యార్థులకు మంగళవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా చేతుల మీదుగా ట్రంకు పెట్టెలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను పరిగణిస్తూ ట్రంకు పెట్టెలను పంపిణి చేస్తున్నామన్నారు. దీని ద్వారా ఎవరి వస్తువులు వారు వేర్వేరుగా, భద్రంగా పెట్టుకోవచ్చాన్నరు. పదవ తరగతి విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారంగా ప్రిపేర్ కావాలన్నారు. అలాగే దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ హెల్త్ కార్డు ఇచ్చామని, దానిలో నమోదు చేసిన పరీక్షలన్నీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు తమ ఆరోగ్యాన్ని కుడా కాపాడు కోవాలన్నారు. పరీక్షలలో వచ్చిన రిపోర్ట్‌లకి అనుగుణంగా మెడికల్ అధికారులు ఇచ్చిన మందులను వాడాలన్నారు. తల్లిదండ్రులకు హెల్త్ కార్డులను చూపించి మీ ఆరోగ్యం మీద వారికి అవగాహన కల్పించాలన్నారు.

**– నెల్లుట్లలోని ధాన్యం కొనుగోలు కేంద్రం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..:**

లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్లలోని పీఏసీఎస్ ధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, సరిపడా టార్పాలిన్‌లు, తేమకొలిచే యంత్రాలు సమకూర్చామన్నారు. కొనుగోలు అయిపోయిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాగ్‌చేసి మిల్లుకు తరలిస్తున్నారన్నారు. తుఫాను నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరించినందున రైతులు అందుకు అనుగుణంగా వరి కోతలను చేసి కొనుగోలు సెంటర్‌లకు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ రవీందర్, జీసీడివో గౌసియా, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

**పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో**

**మత్స్యకారులను పట్టించుకోలేదు**

**5 లక్షల మత్స్యకారుల**

**కుటుంబాలకు రూ.123 కోట్ల**

**నిధులు మంజూరు**

**గణపసముద్రం చెరువులో ఉచిత**

**చేప పిల్లలను విడుదల**

**భూపాలపల్లి (గణపురం), అక్టోబర్ 28, ప్రభాతవార్త**



మత్స్యకారుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం కేంద్రంలోని గణపసముద్రం చెరువులో మంత్రి వాకిటి శ్రీహరి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి వంద శాతం రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అదే సామాజిక వర్గానికి చెందిన వారికి కాకుండా, ఇతరులకు మత్స్యశాఖను కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పడలేదన్నారు. తాను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మత్స్య శాఖను ప్రక్షాళన చేసానని మంత్రి తెలిపారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న చేప పిల్లల ద్వారా ఐదు లక్షల మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.... మత్స్యకారులు అభివృద్ధి చెందితే గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. స్థానికంగా చేపల ఉత్పత్తి పెరిగితే గ్రామస్థులకు చవకగా, ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, జలాశయాలు ఉన్నాయని, ప్రణాళికతో ఉపయోగిస్తే మత్స్య ఉత్పత్తి పెరుగుతుందన్నారు.

# రబీసాగు సాఫీగా అవ్వాలి

**- సీజన్‌లో రైతులకు సరైన పద్ధతిలో ఎరువులు అందించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రబీసాగు సాఫీగా అయ్యేలా.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. రబి సాగు నేపథ్యంలో యూరియా పంపిణి ప్రణాళిక మీద వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ షాప్ యజమానులు, డీలర్‌లతో మంగళవారం కలెక్టర్ ముందస్తు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా పండే పంటలు అయిన వరి 1.98లక్షల ఎకరాలు, మొక్కజొన్న 21,800 ఎకరాలు పంటల ఆధారంగా ఈ సీజన్‌లో రైతులకు సమయానికి, సరైన పద్ధతిలో ఎరువులు అందాలన్నారు. గ్రామాలను సమీపంలోని ఎరువుల దుకాణాలకు ట్యాగ్ చేసి, నియంత్రిత పంపిణీ వ్యవస్థను అమలు చేయాలన్నారు. రైతు వారీగా యూరియా అమ్మకాలపై పరిమితులు విధించి, అధిక కొనుగోళ్లు నివారించాలన్నారు. రైతు రిజిస్టర్‌ను నిర్వహించి, ప్రతి రైతు తీసుకున్న ఎరువుల వివరాలను పర్యవేక్షించాలన్నారు. మండల, డివిజన్ వారీగా యూరియా కేటాయింపులు అవసరానుసారం నిర్ణయించాలన్నారు. ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు వారి పరిధిలో ఉన్న పంటల స్థితిగతుల ఆధారంగా ఇవ్వాలన్నారు. బేసల్ డోస్‌లో కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించి, సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.



కొత్త రేక్ పాయింట్ ఏర్పాటుపై చర్చిస్తూ జిల్లాకు కొత్త రేక్ పాయింట్‌గా నాగిరెడ్డిపల్లి కేటాయించడం జరిగిందని, వరంగల్ రేక్ పాయింట్ చింతపల్లికి మారిన కారణంగా ఈ మార్పు జరిగిందన్నారు. నాగిరెడ్డిపల్లి రేక్ పాయింట్‌లో త్వరితగతిన ఇండెంట్లు సమర్పించి ఎరువులను జనగామ జిల్లాకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనంగా, రోడ్ మూవ్‌మెంట్ ద్వారా యూరియా సరఫరా చేసే అవకాశాన్ని కూడా పరిశీలించి, రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, అసిస్టెంట్ డైరెక్టర్, ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు, డీలర్స్ పాల్గొన్నారు.